స్థాపితం 1925 అక్టోబరు 5 H 15

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

పంటలకు లాభకారి "మిడతల ఎరువు"

బొంబాయి, నవం 11: పంటలకు నాశనకారులుగా పరిగణింపబడుతున్న మిడతలను పంటలకు లాభకారులుగామార్చే పద్ధతిని పృథ్వీ ట్రస్టువారు కనిపెడుతున్నారు. మిడతల్ని ఖారీయెత్తున పట్టుకోగలిగితే వాటివల్ల మంచి ఎరువు తయారవుతుందట. విమానికాని హెలికాప్టర్‌కు గాని వల యేర్పాటు చేసి మిడతల మధ్యనుండి నడిపితే వాటిని 200 పౌన్ల బస్తాల్లోకి పంపించి ఎరువు యెక్కువకాకుండా క్రింది కి వదిలేయవచ్చు. ఈ చనిపోయిన మిడతలు పంటలకు మంచి ఎరువట.

మళ్లీ త్వరలోనే కామన్వెల్తు ప్రధానుల సమావేశం?

లండన్, నవం 11: వచ్చే వసంతకాలంలో లండన్‌లో కామన్వెల్తు ప్రధానుల సమావేశాన్ని ఏర్పాటుచేసే విషయమై [illegible] ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఈ విషయమై ఇతర కామన్వెల్తు రాజ్యాల అభిప్రాయాన్ని కూడా తెలుసుకొంటున్నది. అయితే యీ సమావేశానికి తేదీ నిర్ణయం ఇంకా జరుగలేదు. ప్యారిస్ శిఖరాగ్ర చర్చల వైఫల్యానికి ముందు గనుమే నెలలో కామన్వెల్తు ప్రధానుల సమావేశం లండన్‌లో జరిగి ఉంది.

సంపుటి: 13 సంచిక: 280 :: హైద్రాబాద్ 12-11-1960 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

పేలున్నంత మేరకు భూమిశిస్తును పంచాయతీలపరంచేయాలి



రాష్ట్రపతి భవన్‌లో యీ నెల 8, 9 తేదీలలో జరిగిన గవర్నర్ల సమావేశానికి హాజరైనవారు: (ఎడమ నుండి కుడికి - కూర్చున్నవారు) యు. పి, రాజస్థాన్ గవర్నర్లు, కాశ్మీర్ సదరు రియానాత్, మైసూరు గవర్నర్, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి, ప్రధాని, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, కేరళగవర్నర్లు; (నిలుచున్నవారు) హిమాచలప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్, అస్సాం, మద్రాసు, బిహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు.

కుంభ వృష్టి వల్ల 2వేల ఇండ్ల నష్టం

నెల్లూరుజిల్లాలో మద్రాసులో పలువురి నిరాశ్రయత: సూళ్ళూరుపేటవద్ద రైలుమార్గానికి గండ్లు

నెల్లూరు, నవంబరు 11

గత రాత్రి కురిసిన కుంభవృష్టివల్ల నెల్లూరు జిల్లాలో పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై 2వేల పైచిలుకు ఇండ్లు దెబ్బ తిన్నాయని తెలిసింది. నెల్లూరులోనే గత రాత్రి 7 అంగుళాల వర్షము పడి పల్లపు పేటలన్నీ మునిగి పోయాయి.

కాళింగి నదిలో వరదలవల్ల సూళ్ళూరుపేటకుత్తరాన రైల్వేలైను పాడై పోయింది. ఈ ప్రాంతములో 2 చెరువులు గండ్లుపడ్డాయి. మూడేళ్ల క్రితం ఇలాగే సూళ్ళూరుపేట ప్రాంతమంతా వరదలకు లోనైంది.

ఈవేళ కూడా వర్షం నిరంతరాయముగా కురుస్తూనే ఉంది. నెల్లూరు తాలూకాలోనే 500 ఇళ్ళు కూలిపోయాయి; రివెన్యూ పి. డబ్ల్యు. డి. అధికారులు సహాయకార్యక్రమాల్లో నిమగ్నులై ఉన్నారు.

మద్రాసు నగరములో ముగ్గురి మృతి

మద్రాసు నగరంలో కూడా గతరాత్రి, యీవేళ కుంభ వృష్టి కురిసి పలుప్రాంతాలలో గుండెలోతునీరుకూడా నిలిచింది. ఇళ్లు కూలి ఇద్దరు, వరద నీట కొట్టుకుపోయి ఒక పిల్ల చనిపోయారు.

నగరంలో 15 వేల మంది నిరాశ్రయులు అయ్యారు. నేడు నగరంలోని కాలేజీలు, పాఠశాలలు సెలవు ప్రకటించాయి. నగరానికి నీరు సప్లయి చేసే రెడ్‌హిల్స్ రెసర్వు పొంగి పారుతున్నది. ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ వరద ప్రాంతాలలో పర్యటించి సహాయకార్యక్రమాలు ప్రోత్సహించారు. ఈ మధ్యాహ్నం కొంచెం తెరిపి యిచ్చింది. నగరంలో బస్ సర్వీసు పనిచేయలేదు. గత పదిదినాలుగా మద్రాసులో వర్షాలు పడుతూనే ఉన్నాయి.

పశ్చిమ కండపన్డు ఢిల్లీ – మద్రాసు ఎక్స్‌ప్రెస్, జి. టి. ఎక్స్‌ప్రెస్‌లు గూడూరు, రేణిగుంటల మీదుగా నడుస్తాయి. అనితరరాత్రి మద్రాసు చేరవచ్చు. విల్లుపురం వద్ద ఆపివేయబడిన జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులు జి. టి. ద్వారా మద్రాస్ చేర్చబడుతున్నారు. ఈ సాయంత్రం 4-45 లకు బయలు దేరాల్సిన డిలక్స్ ఎక్స్‌ప్రెస్ రేపుఉదయం 9 కి బయలుదేరుతుంది. వేరా మెయిల్ 10 గంటలు ఆలస్యంగా సాయంత్రము 5-30లకు చేరింది. మధ్యాహ్నం 2-50 లకు బయల్దేరిన జి. టి. తిరువత్తియూర్ వరకు (6 మైళ్ళు) వెళ్లి సూళ్ళూరుపేట ప్రాంతంలో తీవ్రవరదలవల్ల వెనుకకు వచ్చి రేణిగుంటమీదుగా పంపబడింది.

సైనిక సేవాదళం ఉద్యోగుల సమావేశం

జనరలు తిమ్మయ్య ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 11

సైనిక దళ సిబ్బంది శక్తి, సామర్థ్యాలు, ప్రావీణ్యాల సంరక్షణకు సిబ్బంది మేనేజిమెంటు విషయంలో మానవకారుణ్య దృష్టిలవసరమని జనరలు కె. ఎస్. తిమ్మయ్య సైనిక సేవా దళం సీనియర్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు. నిన్న ఆరంభమై యీసమావేశం మూడురోజుల పాటు జరుగుతుంది. సైనిక ప్రధాన కార్యాలయం లోని రవాణా సరఫరాల శాఖ డైరెక్టరు మేజరుజనరలు జి. ఎస్. గిల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సైనిక ప్రధాన కార్యాలయం నుంచి, త్రివిధబలాలనుంచీ 25 మంది ఆఫీసర్లు యీ సమావేశానికి హాజరైనారు.

సైనిక రవాణా, సరఫరాల సర్వీసుల నిర్వహణ, ప్లానింగు ఉత్తర సరిహద్దు రక్షణావసరాలదృష్ట్యా జరగాలనీ, సైనిక శకటాల వినియోగంలో పొదుపరితనం అవసరమనీ, సైనికులకు ఆటలు క్రీడలుకూడా ముఖ్యమనీ జనరలు తిమ్మయ్య చెప్పారు.

మేజరుగిల్ తమ ప్రారంభోపన్యాసంలో ప్రస్తుతం ఆ దళం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలనూ, వాటి పరిష్కార మార్గాలనూ వివరించారు. ఆ దళం సరఫరాల శాఖలో మెట్రికు పద్ధతి అమలు, శకటాల సంరక్షణ, ఆ దళ ఆఫీసర్ల హోదా మొదలైన వాటిని గురించి ఆయన చెప్పారు.

పాఠ్య సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి మాసూమా బేగము రాష్ట్ర సమగ్ర సంక్షేమ శాఖ ఉపన్యాసకులుగా వుంటారు.

తెలంగాణ రక్షణలను నేనుండి 10 సంవత్సరాలకు పెంచాలి

శ్రీ అనంతశయనం అయ్యంగార్‌కు నివేదిక

హైద్రాబాద్, నవం 11

ఉద్యోగులను నియమించుట, ఉర్దూ స్థానం విషయాలందు తెలంగాణ ప్రాంతంవారికి యివ్వబడిన రక్షణలను పొడిగించవలయునని వాగార్జున సాగరులో లోకసభాధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగారికి సమర్పించిన నివేదికలో తెలంగాణా వెనకబడిన జాతుల సమాఖ్యకు చెందిన ఒకరాయబారవర్గం కోరింది.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంతము వారికి కల్పించిన కొన్ని రక్షణలను ప్రశంసిస్తూ పైవిషయాలందు రక్షణలాలన్ని 5 నుండి 10 సంవత్సరాలకు పెంచవలెనని శ్రీ కాటం లక్ష్మీనారాయణ, శ్రీ పండరీనాథ్‌లతో కూడిన యీ రాయబార వర్గం అభ్యర్థించినది.

నమ్మెలు చేయగూడదని శ్రీ అయ్యంగార్ హితవు

విజయపురి, నవం 11

"స్పీకర్ నామమాత్రుడే నిజంగా అతనికి మాట్లాడేవలసిన మే ఉండదు. నేను లోకసభ వ్యవహారాలన్నీ జరుపుచున్నప్పటికీ మాట్లాడుటకు ఎప్పుడో ఒకప్పుడు అవకాశం కలుగుతుంది" అని నిన్న మూడురోజులపాటు జరుగనున్న ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళనమును ప్రారంభిస్తూ లోకసభాధ్యక్షులు శ్రీఅనంతశయనం అయ్యంగార్ అన్నారు.

పై సమావేశంలో సర్వోదయ విషయాలను గూర్చి మాట్లాడుచూ వారు ఇంకా ఈవిధంగా అన్నారు:

"కుటుంబవ్యవహారాలలో భార్యాభర్తలు పరస్పరంసమ్మెలు చేసుకోవడం లేదు వారిని మినహాయిస్తే ప్రభుత్వపు అన్ని రంగాలందు సమ్మెలు రోజురోజుకు పెరుగుచున్నవి. సమ్మెల వలన దేశాభివృద్ధి దెబ్బ తింటుందని ప్రజలు, ప్రభుత్వ సిబ్బంది గుర్తించాలి. మనకు దక్కిన యివ్వబడిన సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలి గాని సమ్మెలవలన కాదు."

నాల్గవ తరగతి ఉద్యోగులకుగూడ కన్వెన్షన్ బస్ పాస్‌లు

హైద్రాబాద్, నవం 11

జంట నగరాలలో పనిచేయుచున్న చప్రాసీలకు, నాల్గవ తరగతి ఉద్యోగులకుగూడ ఆర్. టి. సి బస్సులలో కన్వెన్షన్ పాస్‌లు యివ్వబడునని ఒక అధికారివల్ల తెలిసింది. ఈవిషయంలో శీఘ్రముగా తగు చర్యలు తీసుకోబడునని గూడ వారన్నారు.

ఎలిజెబెత్ బసకై ఆగ్రాలో యేర్పాట్లు

ఆగ్రా, నవం 11

బ్రిటిష్‌రాణి ఎలిజెబెత్ ఆగ్రాను దర్శించినపుడు బ్రిటిష్ అధికారులచే 50 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సర్క్యూట్ హౌస్‌లో బస చేస్తుంది. ఆమె యిచ్చటనుండు 24 గంటలు ఎలాటి ఆసౌకర్యం కలుగకుండ కావలసిన జాగ్రత్తలన్నియు తీసికోబడుచున్నవి.

8 గురికి వసతిగల సర్క్యూట్ హౌస్ ముందుభాగం మొగలాయి భవనానికి చెందిన 4 పాలరాతి స్తంభాలచే అలంకృతమైయుంది. ప్రాగంణంలో మధ్య దీవిగల సరస్సు, మైలు విస్తీర్ణంగల పూలచెట్లతో నిండిన పచ్చని ఆరుబయలు గూడ భవనమునకు వింతశోభనిస్తాయి.

పైభవనంలో 400 సంవత్సరాలకు చెందిన వర్షియన్ తివాచి పరువబడింది. పెద్ద టిబెట్ లాంపు, మహాత్ముని తైలంవర్ణ చిత్రము భవనమందుంచబడ్డాయి. భవనమును శోభాయమానంగా చేయుటకు రు. 60,000 ప్రణాళికను ఉత్తరప్రదేశ్ పబ్లిక్ వర్క్స్‌శాఖ సిద్ధం చేసింది.

ఈ భవనంనుండి తాజ్‌మహల్‌ను, కోటను తిలకించవచ్చు.

ఇండియాలో బర్మా ప్రధాని పదిరోజుల పర్యటన

కలకత్తా, నవంబర్ 11

ఇండియా చైనాసరిహద్దు సమస్యా పరిష్కారానికి తాను ఎట్టి ప్రతిపాదనలను లేక ప్లానులను తీసుకోరాలేదని బర్మా ప్రధాని ఉను తెలిపారు.

బర్మా ప్రధాని ఉను నిన్న ఇక్కడికి సతీ సమేతంగా భారతదేశంలో పదిరోజులపాటు పర్యటించడానికి వచ్చారు.

భారతదేశానికి తమ రాకలోగల ఉద్దేశ్యం ఇక్కడ బౌద్ధ క్షేత్రాల సందర్శన విశ్రాంతి తీసుకొనడం వివిధ మిత్రుల కలుసుకడమని అన్నారు.

లియోపాల్డ్‌విల్లి ప్రధాని అరెస్టు

కల్నల్ మొబుటుచే

లియోపాల్డువిల్లి, నవంబరు 11

కల్నల్ మొబుటుసైనికులులియోపాల్డువిల్లి రాష్ట్రప్రధానిక్లిమెంటిస్ సైటాటును అరెస్టుచేశారు. ఈతనితో పాటు భార్యకుమారుడు మరో 15 మందిపరివారం గూడా అరెస్టుచేయబడినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం మరునటి సమావేశం నవిశాలయ భవనంలోని అసెంబ్లీహాలులో నవంబరు 25 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది. ఆ మర్నాడు కూడా బహుశా యీ సమావేశం కొనసాగవచ్చు.

ఎయిర్‌మార్షల్ ముఖర్జీ దేహానికి దహనక్రియలు

న్యూఢిల్లీ, నవం 11

భారత వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ ముఖర్జీ భౌతిక కాయానికి ఈ ఉదయం నిగమబోధ ఘట్టంలో పూర్తి సైనిక లాంఛనాలతో దహన సంస్కారము జరిగింది.

ముఖర్జీ కుమారుడు సంజీవ (20) చితి అంటించారు. ప్రధాని నెహ్రూతో పాటు వందలాది ప్రముఖులు హాజరయ్యారు.

48 మందిగల దళం మూడుసార్లు తుపాకులు ప్రేల్చింది. తరువాత 15శతఘ్నులు గౌరవ సూచకముగా ప్రేల్చబడినాయి. 49 జెట్ విమానాలు గౌరవ విన్యాసం జరిపాయి.

ఆఫ్రికా గుళ్ళుపుజబ్బుచే 10,500 గుళ్ళుముల మృతి

అహమదాబాద్, నవం 11

దేశమునందలి వివిధభాగములందు ఆఫ్రికా గుర్రపుజబ్బునకు గురియైన 11 లేలగుర్రములలో దాదాపు 10,500 నవంబర్ 4వరకు చనిపోయాయని యిచట అధికారరీత్యా తెలిసింది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్, ఉత్తర్ ప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్, రాజస్థాన్ రాష్ట్రాలందు అక్టోబర్ 22నుండి నవంబర్ 4వరకు 1,984 గుర్రములు యీజబ్బుకు గురియాగా అందు 1791 మరణించాయి మహారాష్ట్ర, మైసూర్ రాష్ట్రాలందు యీజబ్బుప్రభావం అధికంగా యుండింది.

అధికార వికేంద్రీకరణ విజయానికి స్థానిక స్వపరిపాలన కేంద్ర మండలి సిఫార్సులు

రైతులు లాభం పొందే షరతు ఉంచుతూ మైనర్ ఇరిగేషన్ ఇరవుల నిర్వహణాధికారం కూడ

బెంగుళూరు, నవంబరు 11

పంచాయతులు విజయవంతంగా పని చేయడానికి సొంతమైన ఆదాయ మార్గం ఉండాలి కాబట్టి వీలున్నంత వరకు ఎక్కువ శాతం భూమిశిస్తును పంచాయతులకు అందజేయాలని స్థానికస్వపరిపాలన కేంద్ర మండలి సిఫార్సు చేసింది. మూడు రోజులుగా ఇక్కడ సాగిన యీమండలి గోష్ఠి నిన్న ముగిసింది.

గ్రామ ప్రజలకు ఆర్థిక రాజకీయ అభివృద్ధికిఅనుకూలముగాపంచాయతులకుఇతోధికాధికారాలు, బాధ్యతలూ ఇస్తూ కూడా మరికొన్ని సిఫార్సులు చేయబడ్డాయి.

గ్రామఉత్పత్తి కార్యక్రమాలపట్ల పంచాయతులు, పంచాయత్‌సమితుల ప్రాముఖ్యాన్ని కేంద్రమండలి గుర్తించింది. వ్యవసాయదారులకువిత్తనాలు ఫెర్టిలైజర్లు, ఇతరసౌకర్యాలు సహకార సంఘాలతోకలిసి పంచాయతులు పంచాయత్‌సమితులే పంపిణీచేయాలని సిఫార్సు చేయబడింది.

పంటబోదెలతోసహా అన్ని మైనర్ ఇరిగేషన్ ఇరవుల్ని నిర్వహించే బాధ్యత మరమ్మతుల బాధ్యత పంచాయత్‌లకివ్వాలని మండలి భావించింది.

ఇరిగేషన్ మరమ్మతులను పంచాయత్‌లు, పంచాయత్‌సమితులు నిర్వహించి వాటివల్ల మేలుపొందేరైతులు తమబాధ్యతల్ని తాము నిర్వహించకపోయినట్లయితే ఖర్చును ఆరైతుల నుండి రాబట్టే వీలుగల చట్టం చేయబడాలనికూడా సూచించబడింది.

అభివృద్ధిపనులు నిర్ణయించేబాధ్యత పంచాయత్, పంచాయత్ సమితులపైనను వాటిని అమలు పరిచే బాధ్యత ప్రభుత్వాధికారులపైనను ఉండేట్లు సలహా ఇవ్వబడింది. పంచాయత్‌ల సమితులతనళి అధికారం కలెక్టర్లమీద సబ్ డివిజనల్ ఆఫీసర్లమీద ఉంచబడింది. పూర్తిశాలవు సెక్రటరీ అవసరం లేని చిన్న పంచాయతులయితే పథకాల అమలు బాధ్యత సర్‌పంచ్ మీద ఉంచాలని కేంద్ర మంత్రి మండలి భావించింది.

సమితిలో కాంగో ప్రతినిధివర్గం

కాసవబు ప్రతిపాదించినవారినే పరిగణించాలని క్రెడెన్షియల్ కమిటీ సిఫార్సు

ఐక్యరాజ్యసమితి, నవం 11

ఐక్యరాజ్యసమితి క్రెడెన్షియల్స్ కమిటీసమితిలో కాంగో ప్రతినిధి వర్గముగా ప్రెసిడెంట్ కాసవబూ ప్రతిపాదించినవారినేపరిగణించాలని సమితికి సిఫారసు చేస్తూ నిర్ణయించింది.

ఈ నిర్ణయము వెనుక అమెరికా పరపతి పనిచేసిందని లాబీల్లో భావిస్తున్నారు. అయితే యీ సిఫార్సును సమితి ఆమోదిస్తుందో లేక సిఫార్సు పరిశీలనను వాయిదా వేస్తుందో చూడాల్సి ఉంది.

కాంగో సమితి సభ్య రాజ్యంగా చేర్చుకోబడినప్పటికీ, అక్కడి రాజకీయ అస్తిమితత్వము దృష్ట్యా యీతన వరకూ సమితిలో కాంగో ప్రతినిధి వర్గము అటూ ఏదీ పరిగణింపబడలేదు.

బ్యాంకుల పరపతి కల్పనావసరాలు

రిజర్వు బ్యాంకు చర్యలు

బొంబాయి, నవం 11

చట్టంపేర్కొన్నప్రకారం షెడ్యూల్డు బ్యాంకులు రిజర్వు బ్యాంకు శాఖ ఇండియాపద్ద అదనపు రిజర్వులను ఉంచాలన్న నిబంధనను 1960 నవంబర్ 11 నుంచి రిజర్వుబ్యాంకు సడలించిందని అబ్యాంకి ఈవారం ఒకపత్రికా ప్రకటనలో తెలియజేసింది. అవసరాలనుబట్టి పరపతి క్రమబద్ధం చర్యలను తీసుకోవాలన్న విధానము ప్రకారం షెడ్యూల్డు బ్యాంకుల అవసరాల దృష్ట్యా వాటికి సహాయపడేందుకు ఈ నిర్ణయం జరిగింది. ఈ సడలింపు వివరాలిచ్చి:

1. 1960 నవంబరు 1 నాటి స్థాయి కన్న అప్పులు పెరిగినట్లయితే, అదనపు రిజర్వులు అక్కరలేదు. అందువల్ల తాత్కాలికంగా డిపాజిట్లు కట్టనక్కర లేదు.

2. 1960 నవంబరు 11 నుంచి అదనపు రిజర్వు ప్రస్తుత స్థాయి 50 శాతమునుంచి 25 శాతానికి తగ్గించబడుతుంది. 1960మార్చి 11 తరువాత పెరిగిన అప్పులకు యీతగ్గింపు రిజర్వు నిబంధన వర్తిస్తుంది రిజర్వు బ్యాంకి వద్ద యిదివరకే వున్న డిపాజిట్లు ఆ విధముగా తగ్గించబడతాయి. ఈ మార్పుల ఫలితముగా, మిగులుగా వున్న డిపాజిట్లను ఆయాబ్యాంకులకు అందజేస్తారు.

ఇండోనీషియా పీపుల్స్ కాంగ్రెస్

బాండుంగ్, నవంబర్ 11

ఇండోనీషియాలో ఉన్నతాధికార సంస్థ అనదగు "పీపుల్స్ కాంగ్రెస్" తొలి సమావేశాన్ని అధ్యక్షులు సుకర్నో నిన్న ప్రారంభించారు. పీపుల్స్ కాంగ్రెస్ ఇండోనీషియా ప్రభుత్వము మరియు అధ్యక్షుడు అనుసరించవలసిన విధానాలస్థూలంగా రూపొందించవలసి ఉంటుంది. దీనిలో గల 609 సభ్యులను ప్రసిడెంట్ సుకర్నో యేనామినేట్ చేశాడు.

సదాచార సప్తాహం

అహ్మదాబాద్, నవం 11

నవంబర్ 18 నుండి 19 వరకు ఇక్కడ సదాచార సప్తాహం జరుగుచున్నది. దీనిని భారత సాధు సమాజ్ వారు ఏర్పాటు చేస్తున్నారు- ఈ వారోత్సవంలో విద్యావేత్తలు మత నాయకులు పండితులు పాల్గొంటారు- ఆచార వ్యవహారాల గూర్చి చర్చలు జరుపుతారు-

సైగాన్, లావంగ్ ప్రబంగుల్లో విప్లవాలు

దక్షిణ వీట్నాం, లావోస్‌లలో ప్రస్తుత ప్రభుత్వాలకు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సైనికోద్యమం

సైగాన్, నవం 11

పాశ్చాత్యానుకూలుడైన దక్షిణవీట్నాంఅధ్యక్షుడు నోదిన్ దియంను పదవీచ్యుతుణ్ణిచేయడానికై యీవేళఉదయంసైగాన్ రాజప్రాసాదంపై సైనికతిరుగుబాటు జరిగింది.

నేషనల్ అసెంబ్లీ భవనం మీదికి కూడా విప్లవసేనలు నడిచాయి గాని యీపోరాటం స్థానికకాలమానం 11-30 గంటలకు ఆగిపోయింది కాని ప్రెసిడెంట్ భవనంమీదమాత్రం శతఘ్నివర్షం సాగింపబడుతునే ఉంది.

ఈ విప్లవాన్ని అణచడానికి పూనుకోవాల్సిందిగా ప్రెసిడెంట్ దియం జాతీయ రేడియో ద్వారా రాష్ట్రాలలోని సేనలకు ఆదేశము ఇచ్చాడు. అయితే సైనిక రేడియో కేంద్రము నుండి మరో బ్రాడ్‌కాస్టు ప్రసారము జరిగి విప్లవం విజయవంతమై నోదిన్ దియం పదవీచ్యుతుడైనాడనీ, దేశభక్తిచూపి ప్రతిసైనికుడూ ఐక్యతప్రదర్శించి కమ్యూనిస్టుల్ని ఎదుర్కోవాలనీ విజ్ఞప్తి చేయబడింది. ఉత్తర వీట్నాం కమ్యూనిస్టుదళాలు దక్షిణ వీట్నాంలో గెరిల్లా దాడులు జరుపుతున్నాయని తెలుపబడింది. ఈ విప్లవాన్ని నడిపినదెవరో పేర్కొనబడలేదు.

లావోస్ రాజధానిలో విప్లవం

వియన్‌టైన్, నవం 11: వియన్‌టైన్ వర్షిత్వానికి ప్రతికూలముగా లావోస్‌రాజధానిలావంగ్ ప్రబంగ్‌లో దక్షిణపక్ష సైనికవాయకుడు జనరల్ ఫౌమీనోసరంగ్ నాయకత్వాన విప్లవము జరిగినట్లు తెలిసింది. ఈ విప్లవం కూడా కమ్యూనిస్టు ప్రతికూలమైనదే. లావోస్ తటస్థపక్ష ప్రధాని ప్రిన్స్ సవన్న ఫౌమా ఈ విప్లవవార్తను ధ్రువపరిచాడు. నేడాయన లావంగ్ ప్రబంగ్ పోవాల్సిఉంది కాని ఈవిప్లవవార్తలను బట్టి ప్రయాణం మానుకున్నారు.

కర్నూలు మునిసిపల్ చైర్మన్ రాజీనామా ఉపసంహరణ

కర్నూలు, నవం 11

కర్నూలు మునిసిపల్ చైర్మన్ మహబూబ్ అలీఖాన్ తన రాజీనామాను నేడు ఉపసంహరించుకున్నారు. కొందరు కౌన్సిలర్‌లు, ప్రముఖ పౌరులు కోరినందున తాను రాజీనామా ఉపసంహరించుకుంటున్నట్లాయన కమీషనర్‌కు లేఖ వ్రాశారు.

నిన్న రాజీనామాను చర్చించడానికి కౌన్సిల్ సమావేశమైనప్పుడు రాజీనామాపత్రం కమీషనర్‌కు పంపబడినది కాని కౌన్సిల్‌కుకాదు కనుక కౌన్సిల్ ఆవిషయం చర్చించనవసరం లేదని ఒక కౌన్సిలర్ పాయింటాఫ్ ఆర్డర్ తెచ్చారు. దాన్ని ఆమోదించి సమావేశానికి అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షుడు సమావేశాన్ని రద్దుపరిచారు

చిత్తూరు మునిసిపల్ కౌన్సిల్

హైదరాబాద్, నవం 11

చిత్తూరు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ వీరరాఘవులునాయుడును ఆపదవినుండి తొలగించుటకు రాష్ట్ర గవర్నర్ ఆదేశించారు. శ్రీ నాయుడు గారిపై అవిశ్వాస తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించింది.

డబుల్ కాంబినేషన్‌తో నాటక ప్రదర్శనము

12-11-60 రాత్రి 10-00 గం॥ శనివారం

హైద్రాబాదు గాంధీభవన్ హాలులో

అమ్యూర్ బ్రదర్స్‌వారి: కురుక్షేత్రం

రేట్లు: 10-00, 5-00, 3-00.

సూచన:- 11-11-1960 తేది ఉదయంనుండి నాంపల్లి స్టేషన్ రెడ్డి మిలటరీహోటల్‌లోను, గాంధీభవన్ హాలులో 12-11-60 ఉదయంనుండి టికెట్లు అమ్మబడును.

డాక్టర్
ఎస్. ఎమ్. లుఖ్మాన్
శాస్త్రసమ్మతమైన, కచ్చితమైన కంటి అవసరాలకు ఆంధ్రప్రదేశ్ లో సుప్రసిద్ధులు.
జనతా ఆప్టీషియన్స్
ప్రొప్రయిటర్:
ఎస్. ఎమ్. లుఖ్మాన్
నిజాంపాహిరోడ్,
ఫోన్ నెం: 5141
వారితో సంప్రదించండి. శాఖ: పాత ప్రదర్శనశాల, సుల్తాన్ బజార్, హైదరాబాద్- ఫోన్ నెం: 5277.

క్షుద్బాధా నివారణ కార్యక్రమం

ప్రపంచాహార సంస్థ జాతీయ సంధాన సంఘంచే కృషిసమీక్ష

న్యూఢిల్లీ, నవం11

ప్రపంచాహార సంస్థ శాఖలకు జాతీయ సంధాన సంఘం 15వ సమావేశం కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టరు పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ అధ్యక్షతక్రింద ఇక్కడ జరిగింది.

క్షుద్బాధా నివారణ కార్యక్రమ కృషిని సమీక్షించి, దిగువ గంగా-బ్రహ్మపుత్ర ప్రాంతాలలో వ్యవసాయం, మత్స్యపరిశ్రమ, అటవీ సంపదలను గురించి ప్రపంచ వ్యవసాయసంస్థ తయారుచేసిన నివేదికను యీ సమావేశం పరిశీలించింది.

భారతదేశం క్షుద్బాధా నివారణ కార్యక్రమంలో పాల్గొనడానికి నిశ్చయించి, జాతీయ ఉద్యమ నిర్వహణ సంఘాన్ని కూడా నెలకొల్పినదనీ, దానికి రాష్ట్రపతి ప్రధాన పోషకులు, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి పోషకులూ, కేంద్రఆహార వ్యవసాయ మంత్రి అధ్యక్షులుగానూ వున్నారనీ డాక్టర్ దేశముఖ్ తెలియజేశారు. అనధికారకృషి విశేషప్రయోజనకరంగా వుండే ప్రాంతాలలో తృతీయ ప్రణాళికలో చేర్చిన పథకాలకు తోడ్పడే పథకాలను నిర్వహించాలని కార్యనిర్వాహక సంఘం నిర్ణయించినదనీ ఆయనన్నారు. వరి సాగువద్ధతిని జపాన్ రైతులచేత ప్రదర్శన పూర్వకంగా నిరూపించడం, ఎంచుకున్న యువరైతులకు ఆ ప్రదర్శన కేంద్రాలలో శిక్షణయివ్వడం, తోళ్ళపరిశ్రమ విస్తరణ, అనుబంధ ఆహార పథకాలకు ప్రోత్సాహం, పెరటితోటల పెంపకాన్ని ప్రోత్సహించడం, కాయగూరల పెంపకం, మేలురకం వ్యవసాయ పనిముట్లవాడకం- ఈ మొదలయిన పథకాలను ఆ సంఘం సూచించింది.

ఈ నెల రెండవభాగంలో సైగాన్‌లో జరుగనున్న అంతర్జాతీయ బియ్యపు వ్యవహారాల సంఘ సమావేశం, ప్రపంచాహార సంస్థ ఐదవ ప్రాంతీయ సమావేశాల తాలూకు చర్చనీయాంశాలను ఈ సమావేశంలో చర్చించారు. 1951 నుంచీ భారతదేశం ప్రణాళికాబద్ధమయిన అభివృద్ధికృషిని ప్రారంభించినప్పటినుంచీ అనేకరంగాలలో ప్రశంసనీయమయిన అభివృద్ధినిసాధించినదనీ, వ్యవసాయ పట్టభద్రులసంఖ్య 1954లో 8 వందలుకాగా 1959 లో 1700కు పెరిగినదనీ, అదేకాలంలో పశువైద్య పట్టభద్రుల సంఖ్య 1954 లో 250 కాగా 1959లో 800కు పెరిగినదనీ, ఆహారధాన్యాలు, అత్యవసర ముడిసరుకుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి చర్యలు తీసుకున్నారనీ చెప్పారు.

హరిజన కార్మికులపై పోలీస్ జులుం

విచారణ జరిపించవలసినదిగా ముఖ్యమంత్రికి పిటిషన్

హైద్రాబాద్, నవం 11

నల్లగొండ జిల్లా ఎడ్కోడ గ్రామస్తులు హరిజన వ్యవసాయ కార్మికులు ఐన ఐతిరువెతయ్య ఐ-వెంకయ్య, ఐ-మైసయ్య, ఎస్-రామయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి- సంజీవయ్య హోంమంత్రి ఎమ్- నరసింగరావుకు పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు పెట్టుకున్న ఒక పిటిషన్‌లో స్థానిక పోలీసులుతమపై అత్యాచారం జరిపారని తీవ్రమైన హింసకు గురిచేశారని తెలుపుకున్నారు- ఈ విషయమై విచారణ జరిపించవలసినదిగా కోరారు-

ఆంధ్రప్రదేశ్‌లో కాందిశీక విద్యార్థులు

హైద్రాబాద్, నవం 11

ఆంధ్రప్రదేశ్‌లో స్థిరపడిన కాందిశీక విద్యార్థుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం రు. 24 వందల అలాట్ చేసింది-

ఈ మొత్తంనుండి పశ్చిమ పాకిస్తాన్‌నుండి వచ్చిన కాందిశీక విద్యార్థులకు సహాయ మివ్వబడుతుంది-

శార్వరి సం॥ కార్తిక బ॥ అష్టమి
ఉ 8-24 మళ తె 5.59
సా వ 4-47 మొ; 6-38 వరకు
(శాలివాహన శకము: 21-8-1882)
1960 నవంబరు 12 శనివారము

"ఏ నరుఁడు మానసము
ధృతి నూన నుచిత
వృత్తి నుండు నుదిల
గొనక యెంతైనను
నెయ్యది యేనియు
వానికి దుర్లభము
లేదు వసుధాధీశా."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
1960 నవంబరు 12
శనివారము

భారతదేశము- ఇంగ్లీషుభాష

భారతదేశములో ఇంగ్లీషు భాషకు ఉండవలసిన స్థానమునుగూర్చి కొంత కాలము క్రింద ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ పార్లమెంటులో వివరించియున్నారు. ఈ వివరణ అన్ని వర్గాలకు తృప్తి కలిగించినది. తరువాత రాష్ట్రపతి యీ విషయమై ఒక ఉత్తరువును గూడ చేసియున్నారు. ఈ ఉత్తరువు ప్రధాన మంత్రి వివరణలో యిచ్చిన హామీలకు (కొందరు విమర్శకులు యేమి చెప్పినప్పటికిని) అనుగుణముగా నున్నది. హిందీ మాతృభాష కానివారి అభిప్రాయాలను ప్రత్యేకముగా గమనించవలసి యుండునని ప్రధాన మంత్రి తన ప్రకటనలో ఉద్ఘాటించినారు. హిందీని అందరి అంగీకారముతో అధికార భాషగా అమలుజేసిన తరువాతగూడ వైజ్ఞానిక రంగములోను, అంతర్జాతీయ అవసరాల దృష్ట్యాను ఇంగ్లీషు భాషను అభ్యసించవలసిన ఆవశ్యకత కలదను సత్యము విజ్ఞులందరు అంగీకరించియున్నారు.

కొందరు అనవసరముగా ఇంగ్లీషునుజూచి ఉలికిపడుచు ఉద్రేకాలను, దురభిమానాలను పెంచుకొనుచు తత్క్షణమే ఇంగ్లీషును మన దేశమునుండి నెట్టివేయవలెనని ఆర్భాటము జేయుచున్నారు. ఈ ఆర్భాటము జేయువారికి వాస్తవికదృక్పథము లేదనుమాట స్పష్టము. ఈ ఆర్భాటము అనవసరమైనది; హానికరమైనది. శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, శ్రీ కుంజ్రూవంటి విద్యావేత్తలు. మేధావులు ఇంగ్లీషును ఇంకను చాలకాలము వరకు విశ్వవిద్యాలయాలలోను, పరిపాలనలోను ఉపయోగించుకొనక తప్పదని అనేక పర్యాయములు తమ ప్రసంగాలలో ఉద్ఘాటించుచున్నారు. దేశములోని విద్యావేత్తలలో అధికసంఖ్యాకులు యీ అభిప్రాయమునే కలిగియున్నారు. తొందరపడి ఇంగ్లీషును బహిష్కరించుట వలన మనకు చాల నష్టము కలుగగలదని వారు చేయుచున్న హెచ్చరిక గమనించదగియున్నది.

ఈవారము యీ విషయమై మరొక పర్యాయము అభిప్రాయ ప్రకటన జరిగినది. శాస్త్రీయ, సాంకేతిక, పారిభాషిక శబ్దావళి సంఘము మరికొంతకాలము వరకు ఇంగ్లీషును అనివార్యముగా ఉపయోగించుకొనవలసియుండునని ఉద్ఘాటించినది. మద్రాసులో సాహిత్య అకాడమీ సమావేశాలలో ప్రసంగించుచు దేశభాషలయందు అత్యంత అభిమానము కలిగి, బహుభాషా విశారదులైన శ్రీ సునీతి కుమార ఛటర్జీగారు ఇంగ్లీషుకు వ్యతిరేకముగా చేయు వాదనలను ఖండించి, దేశ ప్రయోజనాలదృష్ట్యా మరికొంత కాలము యీ భాషను ఉపయోగించవలెనని ఉద్ఘాటించియున్నారు. దేశ భాషలకు, ఇంగ్లీషుకు మధ్య యెటువంటి విరోధము లేదనియు, దేశ భాషల వికాసానికి ఇంగ్లీషు అవశ్యకమనియు, మన దేశములో ఐక్యతకు ఇంగ్లీషు కారణభూతమైనదనియు, భారత జాతీయతకు ఇంగ్లీషు వ్యతిరేకముగా దనియు శ్రీ ఛటర్జీగారు సహేతుకముగా ఉద్ఘాటించినారు. ఇంచుమించుగా యిటువంటి అభిప్రాయాలనే భారత మెడికల్ కౌన్సిల్ అధ్యక్షులైన శ్రీ పటేల్‌గారు వెల్లడిచేసియున్నారు.

మద్రాసు నగరములో దక్షిణ భారత హిందీ ప్రచార సభ స్నాతకోపన్యాసము గావించుచు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు భాషా సమస్యలను గూర్చి చాల విపులముగా ప్రసంగించియున్నారు. ఈ ప్రసంగములో శ్రీ రెడ్డిగారు"...అందరు ఇంగ్లీషు నేర్చుకొనవలసిన అవశ్యకత లేదనినచో హిందీనికూడ అదేవిధముగా అందరు నేర్చుకొనవలసిన అవసరము లేదు. జాతీయ భాష ఒకటి అవసరమే; అదేవిధముగా అంతర్జాతీయ భాషకూడ ఒకటి అవసరమే... జపాన్, రష్యా, మధ్యప్రాచ్య దేశాలలో ఇంగ్లీషుభాషా ప్రాధాన్యము అతిశయించినది. మరొక పది లేక యిరువది సంవత్సరాలలో యీ ప్రాధాన్యము యింకను పెరుగగలదు. సెకండరీ దశలోను, విశ్వవిద్యాలయదశలోను ఒక విదేశ భాషను తప్పక నేర్చుకొనవలెను. ఆ విదేశ భాష ఇంగ్లీషేయైనచో మిక్కిలి ప్రయోజనకారి కాగలదు... ఉత్తరాది వారు సాంస్కృతిక అవసరాల కొరకేగాక, రాజకీయముగా కూడ ఒక దాక్షిణాత్య భాషను నేర్చుకొనవలెను. అందువలన జాతీయ భావము పెంపొందగలదు...అనేక భారతీయ భాషలకు వలెనే హిందీభాషకుగూడ తగిన వికాసము, స్థాయి రాలేదు ...జాతీయ భాషగా హిందీకి మరియు యితర దేశ భాషలకు మధ్య స్పర్ధ యుండవలసిన అవశ్యకత లేదు" అని తెలిపినారు. ఈ అభిప్రాయాలు మిక్కిలి సహేతుకముగా నున్నవని చెప్పవచ్చును.

రాష్ట్రంలో కార్మిక పరిస్థితి

హైద్రాబాద్, నవం 11

1960 ఆగస్టులో ఆంధ్రప్రదేశ్‌లో 8 సమ్మెలు జరిగినవి. వీటిలో 864 మంది కార్మికులు ఉన్నారు. 4,888 పనిరోజులు నష్టమయినవి. 1923 భారతీయ కేరీడుయూనియన్ చట్టం 8వ సెక్షన్‌క్రింద రేజిస్ట్రేషన్‌ని కోరుతూ 14 యూనియన్‌లనుంచి దరఖాస్తులు వచ్చినవి. మొత్తం 2214 మంది సభ్యులుగల 6 యూనియన్లు రిజిస్టరు చేయబడినవి.

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోనూ, బెల్లంపల్లి, కాగజ్‌నగర్లలోను ఎప్పటివలెనే కార్మికుల నిమిత్తం తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలలో తరగతులు నడుపబడినవి. హైద్రాబాదు, సికింద్రాబాదు, బెల్లంపల్లిలోని ఫ్యాక్టరీలలో నెలకొల్పిన గ్రంథాలయాల సౌకర్యాలను 189 మంది కార్మికులు వినియోగించుకున్నారు.

జాతీయ ఆర్థిక వ్యవస్థ అన్ని రంగాలలోనూ సహకార విధానం

గ్రామాలు, పట్టణాలలో సోషలిస్టు వ్యవస్థస్థాపనపై శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రసంగం

న్యూఢిల్లీ, నవం 11

ఆర్థిక సమానతను పెంపొందించే సోషలిస్టు సాంఘిక వ్యవస్థను గ్రామాలలోనూ, నగరాలలోనూ నెలకొల్పాలని, యీ లక్ష్యసాధనకు తృతీయ ప్రణాళికా కాలంలో సాధ్యమయిన చర్యలు తీసుకుంటారనీ ప్రణాళికా రచనా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ ఇటీవల ఆకాశవాణి ఢిల్లీకేంద్రంనుంచి "భారతదేశంలో సహకార రాజ్యం" అన్న విషయంపై చేసిన ప్రసంగంలో వెల్లడించారు.

ఆయన తమ ప్రసంగంలో ఇంకా యిలా చెప్పారు:- "సోషలిస్టు సాంఘికవ్యవస్థ గ్రామ ప్రాంతాలలోనూ, నగరప్రాంతాలలోనూ, సంపద, ఆదాయాల విషయంలోగల వ్యత్యాసాలను తొలగించడానికి తోడ్పడేదిగా వుండాలి జాతీయ వ్యవస్థ తాలూకు అన్నిరంగాలలోనూ సహకార సిద్ధాంతం ప్రవేశపెట్టడం ద్వారా యీ లక్ష్యాన్ని కొంతవరకు సాధించవచ్చును. సహకార సిద్ధాంతం ఇప్పటి వరకూ వ్యవసాయరంగంలోమాత్రమే ప్రవేశపెట్టబడింది. ఇప్పుడు దానిని పారిశ్రామిక రంగానికి, కొన్ని భారీ పరిశ్రమలకుసైతం విస్తరింపచేయవలసిన అవసరం వున్నది. గృహనిర్మాణం, వర్తక వాణిజ్యరంగాలు, కంట్రాక్టు కార్మికులవిషయములో కూడా సహకార సిద్ధాంతం ప్రవేశపెట్టక పోవడానికి కారణాలు కన్పించవు.

సన్నకారురైతులూ, వాడకందార్లూ ఆర్థికంగా కొల్లగొట్టబడకుండా రక్షణకల్పించడానికి వీలయినన్ని రంగాలలో సహకారసిద్ధాంతాలను అమలుజరుపడానికి తృతీయ ప్రణాళికా కాలంలో శక్తివంచన లేకుండా కృషి జరుగుతుంది. గ్రామ ప్రాంతాలలో భూసంస్కరణలు, కమతాలకు పరిమితులు, ఆర్థిక సమానతను సాధించడానికి విశేషంగా తోడ్పడగలవు. నగర ప్రాంతాలలో సైతం ఖర్చు పెట్టే ధనాన్ని పరిమితం చేయడం తదితర ఆర్థిక ద్రవ్య సంబంధమయిన చర్యలు తీసుకోవచ్చును.

భారత రాజ్యాంగం లోని ఆదేశ సూత్రాలమేరకు మనదేశంలో ఆర్థిక ప్రణాళికల తయారీ స్వాతంత్ర్యపు, ప్రజాస్వామిక విలువల ఆధారముగా జరుగుతున్నది. సంఘంలోని అందరు వ్యక్తులకూ ముఖ్యావసరాలనూ, సాంఘిక ఆర్థిక పురోభివృద్ధి కృషిలో మానవవిలువలకుప్రాముఖ్యంఇవ్వడం మనప్రణాళికల ప్రధాన లక్ష్యం.

సోషలిస్టు సాంఘిక వ్యవస్థ స్థాపనే మనఆర్థిక విధానం యొక్క స్థూల లక్ష్యమని మనపార్లమెంటు ఆ రోజుల్లో ప్రకటించింది. వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులను పెంపొందించి, పూర్తిఉద్యోగ సదుపాయాలను కల్పించి, సంపదను, ఆదాయాల సమానపంపిణీలను సాధించి, ఆర్థిక అసమానతను తగ్గించడానికి చర్యలు తీసుకుంటేనే ఆ లక్ష్యాన్ని సాధించగలం. తొలి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ అనేకఅభివృద్ధి ప్రణాళికలను, ప్రాతిక్షేత్రములనూ అమలుజరిపి ఈ ప్రాతిపదికలక్ష్యాలను సాధించడానికి కొంతవరకూ కృషిజరిగింది. సమాజవికాస కార్యక్రమం పరస్పర సహకార రాలద్వారా సోషలిస్టు సాంఘిక వ్యవస్థ స్థాపన కృషిలో మరికొన్ని అడుగులు ముందుకువేయడానికి తృతీయ ప్రణాళిక ముసాయిదాలో లక్ష్యించబడింది. భారతదేశంలోని ప్రజలందరికీ సాంఘికఆర్థికపురోభివృద్ధిని పంచాయతీలు, సహకారసంఘాలవంటి ప్రజాస్వామిక సంస్థలద్వారా సాధించడంలో సమానావకాశాలుగల "సహకార రాజ్య స్థాపన"కు భారత దేశం కృషి చేస్తున్నదని అర్థం.

ఉత్పత్తికృషి: ఉపాధి కల్పన

వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులను పెంపొందించడం అట్టి సహకార రాజ్యంయొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటయినా, వివిధప్రాతిక్షేత్రాల ద్వారా ప్రజలకు పూర్తిఉపాధి సౌకర్యాల కల్పన విషయాన్ని కూడ దృష్టిలో పెట్టుకోవాలి. ఉపాధి సౌకర్యాలు సరిపడినన్ని లేకుండా ఉత్పత్తినిమాత్రం పెంపొందించి నందువల్ల సాంఘిక వ్యవస్థలో వ్యత్యాసాలు ఏర్పడడమే గాక ప్రజాస్వామిక వ్యవస్థ మూలస్తంభాలనే పెకలించివేయగలదు. వ్యవసాయపారిశ్రామిక రంగాలలో సంపదాభివృద్ధిని సాధించకపోతే ప్రజల జీవనవ్యయప్రమాణం పెరుగడం సాధ్యంకాదు. అందువల్ల అధికోత్పత్తి సాధన, పూర్తి ఉపాధి సౌకర్యాల కల్పన ఒకదాని నరసను ఒకటిసాగాలి.

నగర ప్రాంతాలలో సహకార విధానం

సోషలిస్టు సాంఘిక వ్యవస్థ నగర గ్రామ ప్రాంతాలలో ఆర్థిక అసమానతను తొలగించడానికి తోడ్పడాలి. జాతీయ ఆర్థిక వ్యవస్థ తాలూకు అన్ని రంగాలలోనూ సహకార సూత్రాలను ప్రవేశపెట్టాలి. ఇప్పటి వరకూ ఒక్క వ్యవసాయ రంగంలో మాత్రమే సహకార సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పుడు పారిశ్రామిక రంగంలో భారీ పరిశ్రమలలోనే సహకార సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టవలసిన అవసరం ఏర్పడింది. గృహనిర్మాణం వర్తక వాణిజ్యాలు, కంట్రాక్టు కార్మికుల విషయంలోకూడా సహకార సిద్ధాంతాన్ని అమలుజరపాలి. తృతీయప్రణాళికాకాలములోయీ విషయమైసాధ్యమయినన్ని చర్యలుతీసుకోబడుతాయి.

ప్రత్యేక కార్యక్రమాలు

భారత దేశములో సహకార రాజ్యాన్ని సుస్థిరమయిన పునాదుల మీద నిర్మించడానికి సంఘంలోని అతిపేద, బలహీనమయిన వర్గాలను ముఖ్యముగా షెడ్యూల్డు తెగల విషయములో ప్రత్యేకశ్రద్ధ మనదేశములో వెనుకబడివున్న అనేక లక్షలమంది ప్రజల ఆర్థిక సాంఘిక ప్రమాణాలను పెంపొందించ కుండా సోషలిస్టు సాంఘిక వ్యవస్థను గురించి పదే పదే మాట్లాడడములో అర్థంలేదని మన ప్రధానమంత్రి అనేకసార్లుఉద్ఘాటించారు. గ్రామప్రాంతాలలోని భూములులేని వ్యవసాయ కూలీలు, నగరాలలో మురికివేటల వారిని ఆర్థికంగా అభివృద్ధికి తీసుకు రావడానికి ప్రత్యేకకృషి జరగాలి. వారి ఆర్థిక పురోభివృద్ధికి తృతీయ ప్రణాళికలో ప్రత్యేకచర్యలు తీసుకోబడుతాయి. గాంధీజీ అనేకసార్లు హెచ్చరించినట్లు సంఘములో అట్టడుగున వున్నవారి సంగతిముందుఆలోచించడం ఎంతో అవసరం. అది జరగకుండా సోషలిస్టుసాంఘిక వ్యవస్థగాని, సహకార వ్యవస్థగాని ఏర్పడజాలవు.

ప్రజాస్వామిక వికేంద్రీకరణ

సాంఘిక ఆర్థిక వ్యవహారాల వికేంద్రీకరణ అతిముఖ్యమయినది- భారత దేశములోని అనేకరాష్ట్రాలు ముఖ్యముగా ఆంధ్రప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాలు పంచాయతీ రాజ్యరూపంలో ఉత్తమ ప్రయోజనాలు కలిగించే పాలక విషయక సంస్కరణలను ప్రవేశపెట్టాయి. ఆ సంస్కరణలను సక్రమంగా అమలుజరిపితే గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపన సుసాధ్యము కాగలదు. జాతీయాభివృద్ధి ప్రణాళికల నిర్వహణలో ప్రజలు పూర్తిభాగస్వామ్యం,సహకారంవుంటేతప్ప ప్రజాస్వామిక దేశములో అభివృద్ధికృషి సాధ్యంకాదని గత పదిపండ్లలో మనం గడించినఅనుభవాన్ని బట్టితెలిసింది- అధికార వికేంద్రీకరణకు సంబంధించినసంస్కరణ ప్రవేశపెట్టడానికిదేశములోని చాలావుఅన్నిరాష్ట్రాలూ నిర్ణయించడముముదావహం.

తృతీయప్రణాళిక అమలుకుముందే తమతమ ప్రాంతాలలో పంచాయతీ రాజ్యాన్ని ప్రవేశపెడుతూ అన్ని రాష్ట్రప్రభుత్వాలూ చట్టాలు చేయగలవని ఆశించబడుతున్నది- తొలిదశలో గ్రామప్రజలు కొలదితప్పులు చేయడం సహజం, చేసినతప్పులను అనుభవముద్వారా సరిదిద్దుకుంటూ ముందుకుసాగడము ఎవరికయినా కద్దు మనప్రజల శక్తిసామర్థ్యాలలో పూర్తి విశ్వాసముంచి స్థానికఅభివృద్ధిప్రణాళికలను తీర్చిదిద్దడానికి, అమలు జరుపడానికి వారికి తగిన ప్రోత్సాహాన్నీ, అవకాశాన్నీ కలిగించాలి- విశ్వాసం అనేది పరస్పరంగా వుండాలి- ఇతరులను మనముచిత్తశుద్ధితో నమ్మితే వారూ మనలను విశ్వసిస్తారు.

భారతప్రజలు పంచాయతీ రాజ్యం అనే మహత్తర ప్రయోగముతోకృతార్థులవుతారని నా గట్టివిశ్వాసం. మన ఈ అనుభవం ఆసియాలోని సోదర రాజ్యాలకు యెంతో ఉపకరిస్తుంది- ప్రజాస్వామ్యం కలకాలం వర్ధిల్లాలంటే ఒక్క మనదేశములోనే గాక అన్నిదేశాలలోకూడాఅధికారవికేంద్రీకరణ అన్న ఈ సాహస కార్యక్రమం అత్యవసరం,

యు. ఎస్. బంగారు నిల్వల తగ్గుదల

వాషింగ్‌టన్, నవం 11

గత వారంరోజుల్లో 21వ మిలియన్ డాలర్ల మేరకు యు॥ ఎస్ స్టేట్సు బంగారపు నిల్వలు తగ్గినవని ఫెడరల్ రిజర్వు బ్యాంకు ప్రకటించింది.

కార్మికులపై ఆధిపత్యానికి కమ్యూనిస్టులప్రయత్నం

వారి ప్రవృత్తి తెలిసినకార్మికులు సాగనీయరని శ్రీ కె. రామస్వామి ప్రకటన

హైద్రాబాద్, నవంబరు 11

చార్‌మినారు సిగరేట్ ఫ్యాక్టరీ కార్మిక నాయకుడు శ్రీ కె. రామస్వామి నేడొక పత్రికాప్రకటనచేస్తూ కొంతకాలమునుంచి కమ్యూనిస్టు నాయకులు ఫ్యాక్టరీలోని తమ పార్టీ అనుకూలురతో తమకు వ్యతిరేకమైనమరోయూనియన్ నాయకులపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, యిటీవల ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీలో శ్రీదాస్ హత్యనూ మరియు శ్రీ వైయల్. గంగారామ్, శ్రీదేవరాజ్‌లపై జరిపిన దౌర్జన్యాన్ని పేర్కొనికమ్యూనిస్టు నాయకులు ఫ్యాక్టరీలోని వర్కర్స్ యూనియన్‌పై తమ ఆధిపత్యాన్ని సంపాదించడానికి ప్రస్తుత యూనియన్ నాయకులపై లేనిపోని అభాండాలువేసి, ఆ అభాండాలకు యూనియన్ సభ్యులు లొంగకుంటే దాని నాయకత్వాన్ని మట్టుపెట్టటానికైనా సిద్ధపడుతున్నారని, ఇటువంటి ప్రయత్నాలు కార్మికలోకము గుర్తించి,వారికి తగువిధంగా బుద్ధి చెప్పాలని కోరారు. ఈమధ్య కమ్యూనిస్టులు ప్రకటించిన ఒక కరపత్రంలో కమ్యూనిస్టు వర్కర్సును ఫ్యాక్టరీ ఉద్యోగంనుండి తొలగించుమని మేనేజిమెంటును కోరుతూ ప్రస్తుత యూనియను నాయకత్వము టూల్‌డౌన్ సమ్మెచేయించినదనీ, తదుపరి తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పుకొన్నదనీ ఒక అబద్ధాల విషయాన్ని ప్రకటించినవారి చిత్తప్రవృత్తి ఎలావుంటుందో బహిరంగ పర్చుకున్నారని పేర్కొన్నారు.

ఒకశాఖ నుంచి మరొక శాఖకు సాంకేతిక సిబ్బంది మార్పిడి

నివారణకు దేశీయాంగ మంత్రిత్వశాఖ సూచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 11

సాంకేతిక సిబ్బంది ఒక వ్యవస్థలోంచి మరొక వ్యవస్థలోకి ఒక క్రమంలేకుండా మారడాన్ని నివారించడానికి దేశీయాంగ మంత్రిత్వశాఖ అనేక చర్యలు సూచించింది.

ఏ ప్రభుత్వశాఖ లేదా సంస్థ తమ వద్ద నియామకానికి, ఒక ప్రభుత్వ శాఖలోనో, కార్పొరేషనులోనో, లేదా సంస్థలోనో పనిచేసే ఆఫీసరుతోనూ, లేదాఉద్యోగితోనూ సూటిగా వ్యవహరించరాదు.

ఆయా ఆఫీసులశాఖల లేదా సంస్థల అధిపతుల ద్వారా వస్తేనే తప్ప దరఖాస్తులను పరిశీలించరాదన్న నియమాన్ని కార్పొరేషన్లూ, వ్యాపార సంస్థలతో సహా పబ్లిక్ రంగంలోని అన్ని శాఖలూ పాటించాలి. కాని పనిచేస్తున్న శాఖ అధిపతి లేదా ఆఫీసు అధిపతి ఆమోదంతోనే కేంద్ర ప్రభుత్వోద్యోగి కేంద్ర ప్రభుత్వంలో మరో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని 1948వ సంవత్సరపు ప్రభుత్వోద్యోగుల దరఖాస్తుల (కేంద్ర శాఖల ఉద్యోగాలు) నియమావళి నిర్దేశిస్తోంది.

రాజీనామా చేసిన ప్రభుత్వోద్యోగులను తిరిగి నియమించేటప్పుడు, వారు ఇదివరకు ఎక్కడెక్కడ పనిచేశారో తెలియచెప్పేపూర్తి వివరాలను కోరాలి. వారిని తిరిగి నియమించడానికి వారుతగినవారో కాదో వారు ఇదివరకు పనిచేసిన శాఖలనూ, ప్రభుత్వ సంస్థలనూ అడిగి తెలుసుకునేందుకు యీ పద్ధతి వీలుకల్పిస్తుంది.

పబ్లిక్ సంస్థలలోనూ, లేదా శాస్త్ర సాంకేతిక సంస్థలలోనూ పనిచేస్తున్నవారికి వీలైనంత వరకూ, భద్రత కల్పించాలని కేంద్ర మంత్రిత్వశాఖలను కోరడమైనది. సిబ్బంది ఒక శాఖనుంచి మరొక శాఖలోకి తరలిపోవడానికి ఉద్యోగ భద్రత లేకపోవడం ఒక ముఖ్యకారణమని భావించబడుతోంది.

ఒకే తరహా, అర్హతలూ, అనుభవం కోయడం బాధ్యతకూడా సమంగాగల ఉద్యోగాలకు అన్ని ప్రభుత్వ సంస్థలలోనూ, శాఖలలోనూ, వీలైనంతవరకూ జీతాలస్కేళ్ళు ఒకరీతిగా వుండాలనికూడా దేశీయాంగ మంత్రిత్వశాఖ సూచించింది. అయితే వీలైనంత వరకూ ఉద్యోగ నిబంధనలు యింకు మించు ఒకేవిధంగా వుండేటట్లు చూసే బాధ్యత ఆయా సంస్థల యాజమాన్యాలకే వదిలివేయబడింది.

వివిధ మంత్రిత్వశాఖల, యితర సంస్థల సిబ్బంది విధానాలను కార్యక్రమాలనూ సమన్వయ పరస్తున్న దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన సిబ్బందిశాఖ డైరక్టరు కార్యాలయం యీ సూచనలతో ఒకపత్రం తయారు చేసింది.

సర్వోదయమే శాశ్వతశాంతినిస్తుంది

సంపూర్ణ విశ్వాసంతో సర్వోదయ సిద్ధాంతాల ఆచరణలో పెట్టాలని శ్రీఅయ్యంగార్ సలహా

హైద్రాబాద్, నవంబర్ 11

సర్వోదయ ఆదర్శాల వల్లనే ప్రపంచానికి శాశ్వతశాంతి లభించగలదని లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇక్కడికి వందమైళ్ళ దూరములోగల విజయపురి (నాగార్జునసాగర్) లో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళనానికి ప్రారంభోత్సవంచేస్తూ తెలిపారు.

సర్వమానవసౌభ్రాతృత్వ ప్రాతిపదికపై సర్వోదయ ఆదర్శాలు కలవని, వీనివల్ల యుద్ధాన్ని పూర్తిగా నిర్మూలన చేయవచ్చునని మానవహృదయ పరివర్తన మానవ గుణాలలో తీసుకొనివచ్చేమార్పు శాశ్వతంగా ఉండగలదని శ్రీఅయ్యంగార్ అభిప్రాయపడినారు. ఇతరులకు ఇవ్వడం వారి నుండి ఏమీ ఆశించకపోవడం, సేవ చేయడమేకాని అధికారాన్ని చెలాయింపదలవకపోవడంలాంటివి ఉత్తమమైన గుణాలు. ఇట్టి ఆదర్శయుతమైన గుణాల ఆచరణలో పెట్టిన ప్రపంచములో స్వార్థులకు యుద్ధాలకు ఇక అవకాశమే ఉండబోదు అని వివరించారు లోకసభ స్పీకర్. "మనుష్యుడు నేడు పెక్కు లోకాలకు కానివ. ఆశాంతుల పూర్తికి పాశ్చాత్య పద్ధతులకు గూడా వెనుదియడంలేదు. సర్వోదయం పతులనికి బదులు ఆత్మశక్తికి ప్రాధాన్యాన్ని ఇస్తున్నది" అని అన్నారు శ్రీ అయ్యంగార్.

శాస్త్రీయ రంగంలో సాధిస్తున్న పురోభివృద్ధిని వివరిస్తూ శ్రీఅయ్యంగార్ ప్రకృతి శక్తులు జయించడానికి మానవుడు కృషిచేస్తూ కొంతవరకు విజయాన్ని పొందినా తన మనస్సును జయించలేక పోతున్నాడని అందువల్లనే రాక్షస స్వభావం నశించడం లేదని అభిప్రాయపడినారు. శిఖరాగ్ర చర్చలుగాని అణ్వాయుధాల నిషేధంకాని శాశ్వత శాంతిని ప్రసాదింపలేవని, నేడు ధ్వంసంచేసిన ఆయుధాల లేపు ఉత్పత్తి చేయవచ్చునని ఆయుధాల ఉత్పత్తి ఉపయోగపు శాంతనే మానవుల మనస్సులనుండి తొలగింపచేయాలని అన్నారు.

సర్వోదయ ఆదర్శములపై అంతా సంపూర్ణ విశ్వాసాన్ని ఉంచాలనీ అప్పుడే ఈఉద్యమం విజయవంతం కాగలదని సూచించారువీరు. ఏదైనా ఉద్యమం విజయంకావాలంటేదానిపై సంపూర్ణ విశ్వాసంతోపాటు ఆనిష్ఠాంతాల ఆచరణలో పెట్టాలి అప్పుడేఇట ఉద్యమాలు మిగతా దేశాలవారిని గూడాఆకర్షించగలవు.

సర్వోదయ ఉద్యమానికి ఉజ్జ్వల భవిష్యత్తుఉన్నది. ఇదే మానవాళిని ప్రస్తుత ఆయుధోత్పత్తి పోటీనుండి కాపాడగలదు. ఆనిశితి లంచగొండితనం తదితరసాంఘిక దోషాలనూడా ఈ సర్వోదయ విధానంద్వారానే నిర్మూలింపవచ్చును.

నాగ్పూర్‌లో మహారాష్ట్ర విధాన సభల సమావేశం

ప్రత్యర్థులచే వాకౌట్

నాగ్పూర్, నవం 11

మహారాష్ట్ర విధానసభ, విధాన పరిషత్తు శీతాకాల సమావేశప్రారంభ దినమైన నిన్న ప్రత్యర్థ సభ్యులందరు శ్రీ ఆర్-డి- భండారే నాయకత్వమున వాకౌట్ చేశారు- సంయుక్త మహారాష్ట్ర సమితి నిర్వహించిన ఊరేగింపు సభ్యులతో కలియుటకు ముఖ్యమంత్రి శ్రీ చవన్ అనుమతి తెలుపగా పై వాకౌట్ చేశారు- నాగ్పూర్ ఒడంబడిక ప్రకారం పై సమావేశాలచట జరుగుచున్న విధానసభ కార్యక్రమము నిన్న

రు. 5/- లకు రేడియో



ఈ రేడియో విద్యుత్ మరియు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకై యిది ప్రవేశపెట్టబడుచున్నది. పూర్తి తృప్తి నొసంగును. లేనియెడలడబ్బువాపసు. నిరాశచెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House,
Goal Bagh/ (R- 10) Amritsar

దివాన్ దేవిడీ వద్ద
రేపు ఆదివారం
ఉ॥ 10-0 గం.

వేలం అమ్మకము

పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, రాఫ్టర్లు, తలుపులు, కిటికీలు, ఇనుపకమ్ములు, గర్డర్లు, జింక్ షీట్లు మరియు నిర్మాణపు సామగ్రి ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు, వందలాది ఇంగ్లీషు, ఉర్దూ పుస్తకములు, వి. ఎస్. ఎ. మోటార్ సైకిల్ 3.5. H. P. 1951 మోడల్ మంచికండిషనులోగలది. మరియు ఉపయోగాత్మకమైన వస్తువులు.

నేడు తనిఖీ

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, ఫోన్: నెం. 5111.

గొప్పవేలం అమ్మకము

19-11-1960 శనివారం ఉ॥ 10-00 గం॥

హైకోర్టు నియామకము ప్రకారము రిసీవర్స్- కమ్ కమీషనర్స్ ఉత్తరువు ప్రకారము వేలం జరుపబడుచున్నది.

సుల్తాన్ బెహాన్ బేగం వైస్ జహీర్ యార్ జంగ్ సి. ఎస్. నెం. 7 of 1958.

సికింద్రాబాద్ మున్సిపల్ హద్దులలో రైల్వే లైన్ సమీపమున కోహి- మౌలాఅలీకి పోవు సిమెంటురోడ్డుపైన లాలాగూడవద్దగల కీర్తిశేషులైన నవాబ్ మొయినుద్దీన్ దౌలా బాగ్ వేలమునకు గలదు.

8 ఎకరముల భూమిలో 4 అందమైన సింగిల్ మరియు రెండంతస్తుల బంగ్లాలు, మంగుళూరు పెంకుతోగల ఒక యిల్లు దీనిలో మంచినీటి బావిగల దానిని ఒకేలాటుగా యెక్కువ పాటదారుపేరను మరియు బంగ్లాలకు ఎదురుగావున్న సిమెంటురోడ్డుపైన సుమారు 1 ఎకరపు భూమి ప్లాటున్నూ విడిగా వేలం వేయబడును.

వివరములకు సంప్రదించండి:

జె. మూసా & సన్స్
ఆక్షనీర్స్, దివాన్ దేవిడి, ఫోన్: 5111.

8 వ సంయుక్త వారము

అశోక్ పిక్చర్స్ కల్పన

అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి.

రాయల్
హైద్రాబాద్.

అలంకార్
సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 8-00, 6-15, 9-30

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
జగన్ పిక్చర్స్ విడుదల.
Trupix.

4 వ సంయుక్త వారము
పొన్నలూరి బ్రదర్సువారి

కాడెద్దులు ఎకరంనేల

సాగర్ రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 8-0, 6-15, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

4వ సంయుక్త వారము
నటరాజ పిక్చర్స్

కాలాఆజ్ఞ

అశోక్‌కుమార్, శ్యామ, రాజ్‌మెహర, మినోముంతాజ్, జానీవాకర్.
నిర్మాత, దర్శకుడు పేద్‌సుదన్ సంగీతం దత్తారామ్
కృష్ణా హైద్రాబాదు — లిబర్టీ హైద్రాబాదు
నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30. — నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

14 వ సంయుక్త వారము
పి. వి. వి యస్. యం. వారి

భక్త విక్రమార్క
(తెలుగు)

దీపక్ మహల్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాదు
నేడు 3 ఆటలు: 9-30, 6-00, 9-30 గం॥
నాగిరెడ్డి- చక్రపాణి వారి అమర్ పిక్చర్స్ విడుదల.
(Nima)



ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, నవంబర్ 13

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 నూర్జహాన్ బేగమ్: తుమ్రీ, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిం-వా, 8-30 "బచ్పోం కేలియే" (హిందీ), 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలల ఉత్సవం, 3-20 తరుణ భారతి (యువజనుల కార్యక్రమం), 4-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-45 మూర్జహాన్ బేగమ్: దాద్రా, ఘజల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 ఎ. ఆజీజ్ ఖయాల్, 10-00 శంకర్: సితార్, 10-10 నూర్జహాన్ బేగమ్; తుమ్రీ, దాద్రా, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 టి.ఎస్. చంద్రశేఖరన్: వేణువు ఎమ్. కేశవరావు: వయొలిన్, వి.ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 4-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 టి ఎస్. చంద్రశేఖరన్ వేణువు, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 వార్తా గోష్ఠి: నిలయ విద్వాంసులు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (84) కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" (హైద్రాబాద్ నుండి రిలే). 7-30 త్యాగరాజ కృతి సమాన్నాయము, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్.పి.ఆర్. విఠల్ రావు 1-00 లలిత సంగీతం, 1-30 ఎన్. శేష: వేణువు, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 తరుణభారతి (హైద్రాబాద్ నుండి రిలే), 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-06 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయ కుశలోపరి. 7-45 లలిత సంగీతము: బూర్గుల రామమూర్తి, 8-00 ఎన్. వి రమణమూర్తి, ఎన్. సి హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, గ్రా విడి హనుమంత రావు: మృదంగం, 8-30 ఢిల్లీనుండి రిలే, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: బూర్గుల రామమూర్తి, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సిలిమ్మాడదాంబి: వీణ గాత్రం, 10-00 ఎస్. పి. ఆర్. విఠల్ రావు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్‌లో:

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవాలు

కాపుగల్లు

పంచాయతీ కార్యాలయము ముందర అధ్యక్షులు శ్రీ ముత్తవరపు విశ్వనాథంగారు పతాకమును ఎగురవేసిరి ఈ సందర్భములో శ్రీ ప్రధానోపాధ్యాయులు ప్రసంగించిరి. శ్రమదాన కార్యక్రమమును ప్రారంభించుచు పంచాయతి అధ్యక్షులవారు గ్రామ పురోభివృద్ధికి సహకారము అవసరమని తెలిపిరి.

సాయంత్రము 6 గంటలకు బహిరంగసభ శ్రీ నర్రా మాధవరావుగారి అధ్యక్షతన జరిగినది. నాటి ప్రాముఖ్యత ప్రజా రాజ్యములో ప్రజల బాధ్యత మొదలగు వానినిగూర్చి పలువురు ప్రసంగించిరి. ఆటల పోటీలయందు గెలుపొందిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. సాంబయ్యగారు బహుమతులు పంచిరి. సాంస్కృతిక కార్యక్రమముల తరువాత సమావేశము ముగిసినది.

అవునూరు (తా. సిరిసిల్ల)

శ్రమదానముతో పాఠశాలవద్ద నూయి త్రవ్వుటకును, గ్రామము నుండి మానేరు వరకు రోడ్డు నిర్మించుటకును నిర్ణయించబడినది. నిర్వహణ కమిటి సభ్యులుగా శ్రీయుతులు పి. రంగారావు సర్‌పంచ్, వెంకటనరసయ్య ప్ర. శ్రీ. కిషన్ రావు పరపతి సంఘ కార్యదర్శి కె. పెద్ద బాల్ రెడ్డి, కె. రాంరెడ్డి, వెంకటాచారి గంగాడి నరసయ్య ఉపసర్‌పంచ్ ఎన్నుకొనబడినారు.

శ్రీ పి. రంగారావు సర్‌పంచ్ గారు నూతిని త్రవ్వుటకును, రోడ్డు వేయుటకును ప్రారంభోత్సవము చేసిరి.

చిన్నకోడూరు

ఉదయం ప్రభాతభేరి జరిగి అందులో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొనిరి. తర్వాత శ్రమదానమునకు శ్రీ పి. వి. రాజేశ్వర్ రావు ఎమ్.ఎల్.ఏ. గారిచే ప్రారంభోత్సవము జరుపబడెను. సాయంకాలము పంచాయతి కార్యాలయ ఆవరణమునందు ఒక బహిరంగ సమావేశము యేర్పాటు గావింపబడెను. దానికి పంచాయతి కమిటి ప్రసిడెంట్ శ్రీ ఎ. గౌరారెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

అనంతగిరి పల్లె (వికారాబాదు)

పురజనులు, పంచాయతీ సభ్యులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రభాతభేరి జరుపబడి అనంతరము జండా వందనము గావించబడెను. శ్రీ బసప్ప (సర్‌పంచ్)గారి అధ్యక్షమున బహిరంగసభ జరిగెను. సభ ముగియగానే శ్రీ అమను భద్రప్పగారు మిఠాయి, పాలుపంచిరి.

శ్రీ ముద్ద వీరమల్లప్ప, (ప్రసిడెంటు పంచాయతీ సమితి వికారాబాదు) ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిరి. వీర మల్లప్పగారు, ఉపన్యాసము నిచ్చిరి. తరువాత అధికారులకు స్వల్ప విందు జరుపబడి ఉత్సవము సమాప్తి చేయబడెను.

చేకులపల్లి

స్థానిక, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ప్రభాతభేరి, ఊరేగింపు జరిపిరి. గ్రామ పంచాయతి ఆవరణలో, బాలబాలికలకు మిఠాయి పంచబడినవి. గ్రామ పంచాయతి సభ్యులు, గ్రామ పటేలు, పట్వారీ యువక మండలివారు కలసి శ్రమదానముతో గ్రామములో 50 గజముల రోడ్డు, త్రాగునీటి బోవుచారి నిర్మించినారు.

వెంకటగిరి బ్లాక్

వివిధగ్రామములలో ఆయా పంచాయతీల ఆధ్వర్యమున పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవములు అత్యంత ఉత్సాహవంతముగ జరుపబడినవి.

ఆ రోజు 2 న్నర లక్షల విలువగల, రోడ్లు, పాఠశాల భవనములు, సమాజ భవనములు, పంచాయతీ కార్యాలయముల భవనములు, గ్రంథాలయములు, ఉచితమధ్యాహ్న భోజన పథకములు ప్రారంభింపబడెను.

మేడిపల్లి (సర్కార్)

ప్రభాతభేరీ జర్పినారు. అందు గ్రామస్థులు, బడిపిల్లలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తదుపరి పంచాయతి కార్యాలయముపై మాధ్యమిక పాఠశాలయందు, శ్రీ సోమరాజుల పరాంకుశరావు పంచాయతి అధ్యక్షులవారిచే పతాకారోహణము చేయబడెను.

సాయంత్రము 8 గంటలనుండి బహిరంగసభ శ్రీ సోమరాజు పరాంకుశరావుగారి అధ్యక్షతన జరుపబడెను. శ్రీ సీతారామయ్య. శ్రీ రామకృష్ణారావుగారు మరియు శ్రీధర్ రావుగార్లు ఉపన్యసించిరి.

చేగుర్తి

కరీంనగరం తాలూకాకు చెందిన చేగుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ యి. గోపాల్ రావుగారి నాయకత్వాన గ్రామ ప్రజలంతా కలసి శ్రమదానంచేశారు.

మ్యాదర్ పేట (లక్నెట్టిపేట)

హరిజనవాడలో గ్రామ రోడ్డు యొక్క ఫర్లాంగువరకు స్త్రీ, పురుషులు, బాల, బాలికలు కలసి వేసుకొనిరి. దీనికి స్థానిక సర్పంచు శ్రీ యం- రాజేశ్వర్ రావుగారు ప్రారంభోత్సవము చేసిరి.

ఆదేవిధముగా .వర్నానిగూడెంలో యొక ఫర్లాంగురోడ్డు శ్రమదానమునకు శ్రీ యం- వెంకటనర్సయ్యగారు ప్రారంభోత్సవము చేసిరి- ప్లానింగ్ శాఖామాత్యులు శ్రీ పి- రంగారెడ్డి గారిని అత్యంత వైభవోపేతముగా యెదురేగి పూలమాలాలంకృతులను చేసిరి.

మధ్యాహ్నము సుమారు 300 మంది పేద ప్రజలకు శ్రీ శంకర్ రావు పటేల్ అధ్యక్షతన ఉచిత భోజనము గావింపబడెను. బాల, బాలికల, యువకుల, ఆటలపోటీలు జరుపబడినవి. సాయంత్రము శ్రీ ఎం- రాజేశ్వర రావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడెను-

తాటికొండ

స్థానిక సహకార వ్యవసాయ పరపతి సంఘపజాన సంఘ కార్యవర్గము స్థానిక కాంగ్రెస్ సంస్థియులు మరియు గ్రామ ముఖ్యులు హరిజనులు మొదలగువారలంతా ఉదయం 6 గంటలకు పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రభాతభేరి చేసిన తర్వాత 7-30 గంటలనుండి నూతన పాఠశాల భవన ప్రాంగణమును ఏర్పాటుచేసి కందకములు త్రవ్వుటతో శ్రమదానముచేసిరి- దీనిని తొమురయ్య (పంచాయతి గౌరవ సభ్యుడు)గారు ప్రారంభించిరి.

మంచిర్యాల

1 నవంబర్ 1960 రోజున మంచిర్యాల పట్టణ పురపాలక సంఘ అధ్వర్యములో పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవానికి గౌ. ప్లానింగ్ శాఖామాత్యులు శ్రీ పి తన రంగారెడ్డిగారు గాంధీ పార్కువద్ద బాలికా పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపనతో ప్రారంభోత్సవం జరిపారు.

తర్వాత పాత మంచిర్యాలలో రోడ్డుకు శ్రీ జి.వి. పీతాంబరరావు ఎం.ఎల్.ఏ. గారు ప్రారంభోత్సవము జరిపిరి. ఇంకా 3 మంచిరోడ్లు గారాడి బావులకు శ్రీ యం. అర్జున్ రావు డి.సి.సి. సెక్రటరీగారు ఆర్కాలవాడలోనూ, శ్రీ ఎ. వాసుమాండ్లుగారు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గారిచే హరిజనవాడలో ఒక హరిజనుడు పోచయ్య దానముగా యిచ్చిన భూమిలో బావికి శంకుస్థాపనోత్సవం జరిపారు.

ఇంకా స్త్రీల కుట్టుపని శిక్షణానికి శ్రీయస్.యల్. కాంతం మునిసిపల్ ప్రెసిడెంటుగారు పారితోషికం తన వంతు జరిపారు.

గజవెల్లి

8 గంటలనుండి 12 గంటలవరకు గ్రామములో శ్రమదాన కార్యక్రమం జరుపబడినది. బానియరు బేసిక్ పాఠశాలభవన నిర్మాణమునకుగాను, మంచినీటిబావికొరకు శ్రీయుతులు రంగారావు, లక్ష్మారావు మరియు బుచ్చిరాంరెడ్డిగార్లు గ్రామ సమీపములోగల వారి స్వంత భూమిని సుమారు 1,00 రూపాయల విలువగల స్థిరాస్తిని దానపూర్వకముగా ఇచ్చిరి. విశాలముగా ఇచ్చిన భూమిలో బావిత్రవ్వకము శ్రమదాన పూర్వకముగా గావింపబడినది.

మధ్యాహ్నము 3 గంటలనుండి 5 గంటలవరకు బాలబాలికలు ఆటల పోటీలుజరిపి బహుమానములు పంచిపెట్టబడినవి సాయంకాలము 5గంటల నుండి 6 గంటలవరకు బహిరంగ సభ శ్రీయుతులు ధర్మారెడ్డిగారు నర్సయ్యగారు, ఆంజనేయులుగారు, బుచ్చిరాంరెడ్డిగారు, రంగారావుగారు ఉపన్యసించిరి.

పస్లూరు

పస్లూరు తాలూకా వికారాబాద్ నగరేశ్వర భజనమండలి ఆధ్వర్యాన ప్రభాత్ ఫేరి జరుపబడినది. శ్రీయుత లాల్ రెడ్డిగారిచే పంచాయత్ కార్యాలయముపై పతాకోత్సవము జరుపబడెను. హరిజన వీధిలో నీళ్ళబావి కొరకు శంకుస్థాపన జరిగినది.

రామాయంపేట

జండావందనము శ్రీ యన్.హనుమంతరావు (సర్‌పంచు)గారిచే జర్పబడెను. అధ్యక్షులు, సభ్యులు ప్రజలందరు కలిసి దామరచెర్వు రోడ్డుకు సుమారు100 గజముల శ్రమదానము చేసిరి.

సాయంకాలము విద్యార్థుల ఆటల పోటీలు జరిగినతర్వాత బహిరంగసభ జరిగినది.

నర్సాపురం

గ్రామంలో 6 గంటలకు ప్రభాత్ ఫేరి గ్రామప్రజలు ప్రభుత్వఉద్యోగులు కలసి శ్రమదానంచేసిరి. స్కూలుబాలబాలికలు ఆటలపోటీలలో పాల్గొనిరి. సాయంత్రం నెగ్గినవారికి బహుమతులు యివ్వబడెను.

ఆలేరు

ఉదయం ప్రభాతభేరి జరిగినది. పంచాయతీ కార్యాలయంలో పిల్లలకు మిఠాయి పంచబడింది.

తరువాత గ్రామంలో శ్రమదానం ద్వారా మంచినీటిబావి, ప్రధాన వీధులలో మురుగుకాల్వల నిర్మాణం ప్రారంభించడం మరియు రోడ్డువేయడం జరిగింది.

పగలు విద్యార్థి, విద్యార్థినులలో గ్రామస్థులలో వివిధరకాల ఆటల పోటీలు నిర్వహింప బడినవి.

సాయంత్రం 6 గంటలకు శ్రీ బి. శివ్వారెడ్డిగారి అధ్యక్షతలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేయబడింది

శంకరంపేట

ప్రభాతభేరి జరుపబడెను. పాఠశాలలు, పంచాయతీ భవనములపై త్రివర్ణ పతాకము లెగురవేయబడెను.

పాఠశాల (బాలికల) భవన నిర్మాణమునకు పునాదులు తీయుట శ్రమదాన కార్యక్రమము జరిగెను.

తహసీల్ దారు (తా॥ అధికారులు) గారిచే శంకరంపేటనుండి కొంకటి గ్రామమునకు అప్రోచ్ రోడ్డునకు ప్రారంభోత్సవము జరుపబడెను.

సాయంత్రము విద్యార్థుల మరి తదితరుల ఆటల పోటీలు జరిగెను. రాత్రి పంచాయతీ భవనము విద్యుద్దీపములచే అలంకరించబడెను శ్రీ జి. రాధాకృష్ణ. యు. ఎ. గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగి, విద్యార్థుల విచిత్ర వేషధారణ, విశేషలకు బహుమతి పంపకము జరిగెను.

గ్రామ యువకులచే వీధి భాగవతము ప్రదర్శింప బడెను.

మంచన్‌పల్లి

ప్రభాతభేరి బడిబాలురు మరియు గ్రామప్రజలచే గావింపబడెను తరువాత బాలబాలికలకుమిఠాయి పాలు పంచబడెను.

శ్రమదానము, గ్రామ పారిశుద్ధ్యతనూతనబావి ప్రారంభోత్సవము బడి కాంపౌండుగోడ ప్రారంభోత్సవము మురికి పెంటలకు మూతపడ్డలములు వినోద వైజ్ఞానిక కార్యక్రమములు బహుమతులు పంచబడెను. బహిరంగ సభ శ్రీ వీరారెడ్డి సర్‌పంచు అధ్యక్షతన జరుపబడెను. శ్రీ జి. రాచప్ప ఉపసర్పంచ్ మరియు ఎ. రామచంద్రయ్య పాల్గొని. యం. మొదలగు వారలు ఉపన్యాసముల నిచ్చిరి

జాపాల (శ్రీబాహిపట్నం)

నూతన పాఠశాల భవన నిర్మాణమునకు ఉప్పరి మల్లయ్య పంచాయతి సమితి ఉపాధ్యక్షులుగారు దానపూర్వకముగా భూమిని యొసగిరి. అందు శంకుస్థాపన జరుపబడెను. తర్వాత విద్యార్థులచే ఆటలపోటీలు జరుపింపబడెను. గెలుపొందినవారికి బహుమానములు పంచబడెను.

పాఠశాల విద్యాకమిటి ఎన్నికలు కార్యక్రమములు శ్రీ కోటప్పగారి అధ్వర్యంలో నిర్వహింప బడెను.

క్రొత్తపేట- వెంకటాపూరం

క్రొత్తపేట గ్రామమున శ్రమదానముతో పాఠశాల భవనమునకు పునాదిని తీసిరి.

గ్రామయువకులకు మరియు పాఠశాల బాలబాలికలకుఆటలపోటీలు జరిగెను.

తర్వాత వెంకటాపూరు గ్రామమున బహిరంగసభ జరిగెను. అందు రామకృష్ణ, కృష్ణమూర్తి, నల్లానారాయణగార్లు ప్రసంగించిరి.

క్రొత్తపేట గ్రామమున బహిరంగసభలో పి రామకృష్ణగారు, పప్పు కృష్ణమూర్తిగారు ఉపన్యసించిరి.

దూస్కల్

శ్రీ అబ్దుల్ మునలిఫ్ (మండల్ కాంగ్రెసు అధ్యక్షులు) పంచాయత్ రాజ్యంయొక్క ప్రభావమును గూర్చి ఈ విధముగా ప్రసంగించిరి.

మల్లారం

ఉదయము గంటలు 6న్నరకు బడిపిల్లల ప్రభాతభేరి మరియు ఊరేగింపు కార్యక్రమము ఆరంభింపబడెను తదుపరి పిల్లలకు మిఠాయి పంచబడెను. ఉదయము 8 గంటలకి మల్లారం గ్రామములోని అంతర్గత బాటలు నాలుగు ఫర్లాంగులు పొడవు గ్రామ పౌరుల శ్రమదానముతో ప్రారంభించబడెను. ఇట్టి శ్రమదానములో యువక మండలి సభ్యులు స్థానిక సహకార సంఘ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సభ్యులు కాక రెండువందలయేబదిమంది ప్రజలు పాల్గొని పైన తెలుపబడిన రోడ్డు యిరు ప్రక్కల కాలువలతో క్రమపరుచుటయేకాక మిగతా గ్రామ వీధులను క్రమబద్ధమొనర్చుచు భవిష్యత్ కార్యక్రమములకు పునాదులు వేసిరి.

సాయంత్రం 5 గంటలకి శ్రీ విఠల్ రావు, గారి అధ్యక్షతన గ్రామ సభ జరుపబడి శ్రీ మల్లికార్జున్, శ్రీ రంగారావు శ్రీ రాజయ్యగార్లు ఉపన్యసించిరి.

పాతపాలెం గద్వాల

పాతపాలెం(తా॥ గద్వాల) పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవమునందు ప్రభాత ఫేరి జరిపి గ్రామ ప్రముఖులు యువజనులుశ్రమదానము చేసిరి. మధ్యాహ్నం సర్పంచుగారు మహిళా మండలిని దర్శించి మహిళల చేతిపని పోటీలు జరిపి గెలుపొందిన వారికి బహుమతులిచ్చిరి. బహిరంగ సభకు శ్రీ ఎమ్. చంద్రశేఖరయ్య అధ్యక్షత వహించిరి. శ్రీ చన్నబసయ్య ఉపన్యసించిరి. శ్రీ బి. రంగయ్య ప్రజా రాజ్యము గురించి ప్రసంగించిరి.

దేవరకద్రి

ఉదయము ప్రభాత్ ఫేరితో కార్యక్రమమారంభమాయెను. బాలురచే గ్రామ పారిశుద్ధ్యము జరుపబడెను. సాయంత్రము యువకులు మరియు విద్యార్థులతో "కబడ్డి" "వాలీబాల్" "బ్యాడ్‌మింటన్", 100, 75, 50, గజముల పరుగు మొదలగునవి బహుమతులు ఆటల జరుపబడెను.

...—

ఓడలోనుంచి తీరానికి రేడియో టెలిఫోన్

భారతదేశంలో మొదటిసారిగా ఏర్పాటు

కొత్త ఢిల్లీ, నవంబర్ 11

భారతదేశంలో మొదటిసారిగా నౌకాశ్రయంలోని ఓడలోనుంచి సముద్ర తీరానికి రేడియో టెలిఫోన్ సౌకర్యం ఇటీవల ఏర్పడినదని ఇంగ్లండ్‌లోని వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ సంస్థ ప్రకటించింది.

శిక్షణ నౌక డఫెరిన్ ఎప్పుడూ బొంబాయి రేవులోనే ఉంటుంది. సముద్రతీరాన వాటికరీ -ఇంజనీరింగ్ కళాశాల ఉన్నది. డఫెరిన్ నౌక నుంచి ఈ కళాశాలకు రేడియో టెలిఫోన్ సౌకర్యం ఏర్పడినది. కళాశాలలోని పరికరాల సహాయంతో బొంబాయినగరంలోని టెలిఫోన్లలోనుంచి కూడా యీ ఓడలోని వారితో మాట్లాడే వీలుంటుంది.

డఫెరిన్ నౌకలోని వారితో నేరుగా మాట్లాడడానికి వీలుగా లాంచీలకు వెళ్లడానికి వీలయ్యే ఇండో రేడియో టెలిఫోన్ పట్టు కూడా ఉంటుంది.

ఇటువంటి సౌకర్యం లేనందున భారతదేశపు సిగ్నలింగ్ దీపాల సహాయంతోనే ఆ నౌకనుంచి తీరానికి వర్తమానం పంపుతూండేవారు. ఆలస్యంతరువాత ఈ పద్ధతి అంత సంతృప్తికరంగా పనిచేయకపోవేను. ఆ అసౌకర్యం ఇప్పుడు పోయినదని రేడియో టెలిఫోన్ ప్రారంభోత్సవంచేస్తూ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్యగ్రంథ ముద్రణాలయము.

హైద్రాబాదు

హైద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథ ముద్రణాలయపు సూపరింటెండెంటు గారిచే యీ దిగువ పేర్కొన్న కాంట్రాక్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆయా పదవులకు తగిన అర్హతగల వారు దరఖాస్తులు పంపవలెను. ప్రస్తుతము అనుభవంలో నున్నవారు కూడా దరఖాస్తు పంపవలెను. ప్రస్తుతము అనుభవంలో నున్నవారు ప్రచారము అలవెన్సులుగూడ యివ్వబడును.

1. జూనియర్ మెషీన్ మైండర్లు (లెటర్ ప్రెస్)
స్కేలు 41-2-65

యోగ్యతలు:

అ. అన్నిరకముల పూర్తి ఆటోమేటిక్ ముద్రణ యంత్రాలమీద కనీసము సగటున గంటకు 1500 ఇంప్రెషన్లు యియ్యగలిగి యుండవలెను.

ఆ. మేక్ రెడీ చేయి యుండవలెను.

ఇ. అన్ని తరహాల లెటర్ ప్రెస్ పూర్తి ఆటోమేటిక్ యంత్రములను స్వయముగా నడుపు సామర్థ్యముకలిగి యుండవలెను.

(2) జూనియర్ మెషీన్ మైండర్ ఫోల్డింగ్ మెషీన్ (41-2-65)

యోగ్యతలు:

అన్ని రకముల ఆటోమేటిక్ ఫోల్డింగ్ యంత్రములను స్వయముగా నడుపు సామర్థ్యముకలిగి యుండవలెను.

(3) జూనియర్ మెషీన్ మైండర్లు (కటింగ్ మెషీన్) 41-2-65

యోగ్యతలు:

అ. అన్ని విధములగు ఆటోమేటిక్ కటింగ్ యంత్రములను స్వయముగా నడుపు సామర్థ్యముకలిగి యుండవలెను.

(4) జూనియర్ మెషీన్ మైండర్లు వైర్-స్టిచింగ్ మెషీన్ 41-2-65

యోగ్యతలు:

అ. అన్నిరకములైన ఆటోమేటిక్ వైర్-స్టిచింగ్ యంత్రములను స్వయముగా నడుపు సామర్థ్యము కలిగియుండవలెను.

ఆ. కాగితముల సైజులు, మార్జిన్లు, అన్నిరకముల పనులు తెలిసి యుండవలెను.

(5) బైండర్లు- 41-2-65

అ: అన్నివిధములైన బైండింగుకు సంబంధించిన పనులలో అనుభవము కలిగియుండవలెను.

ఆ: కాగితముల సైజులు, మార్జిన్లు, సిగ్నేచర్లు గిల్డింగుబాగుగా తెలిసి యుండవలెను

పైన పేర్కొన్న పదవులకు దరఖాస్తులుచేయు అభ్యర్థులు 30 సంవత్సరములకు మించినవయస్సు కలిగియుండరాదు. పిలువుపచ్చినయెడల అభ్యర్థులు తమ స్వంతఖర్చులపై హైదరాబాదులో ఇంటర్వ్యూకు హాజరు కావలెను. ఇంటర్వ్యూ సమయంలో వయస్సు, యోగ్యతలు, అనుభవము మొదలగు వానికి బుజువులు చూపవలెను. ఆయాపనులలో అనుభవం కలిగి హెచ్చు యోగ్యతలు కలిగిన వారికి ప్రాధాన్యము యివ్వబడును. ఒక అభ్యర్థి ఒకటికన్న ఎక్కువపదవులకు దరఖాస్తు చేయదలచినయెడల ప్రత్యేక దరఖాస్తులు పంపుకొనవలెను. ప్రతిదరఖాస్తులోను ఏ యితర పదవులకు దరఖాస్తుచేసినది తెలుపవలెను. దరఖాస్తులు చేతితోవ్రాసి పంపవచ్చును లేదా టైపు చేయించి పంపవచ్చును. దరఖాస్తు పై భాగంలో "ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథ ముద్రణాలయములో..... పదవి కొరకు దరఖాస్తు" అని స్పష్టముగా ఏ పదవికొరకు దరఖాస్తు చేయబడినదో తెలుపవలెను.

దరఖాస్తు చేసిన పదవి, వయస్సు, యోగ్యతలు, అనుభవం వగైరా వివరములుగల దరఖాస్తులు "సూపరింటెండెంటు, ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథ ముద్రణాలయము, మింట్ కాంపౌండు, హైద్రాబాద్" అను చిరునామాకు తే. 25-11-1960 గాని, తత్పూర్వముగాని చేరునట్లు పంపవలెను.

సూపరింటెండెంట్.

నేటి రాత్రి — నేటి రాత్రి
పీపుల్ పిక్చర్స్ సమర్పించు

ఏర్ మెయిల్

తా: రంజన్, మాలిని, రాజన్‌కపూర్, జ్యోతి (మద్రాసిస్టర్స్)
కళకల అండ్ మాల.

దర్శకత్వం: పటేల్
సంగీతం: శార్దూల్ కాళ్లప్ప

యాకుత్ మహల్
హైద్రాబాదు

తాజ్ మహల్
హైద్రాబాదు

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥
మరియు మోహన్- నిజామాబాద్
—జనరల్ ఫిల్మ్ ఏజన్సీస్ విడుదల
(Trupix)

16 వ సంయుక్త వారము
ఆంధ్రరాష్ట్

వాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
సర్వంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 11
(క్వింటల్ ధరలు)

	రు. న.	రు.న.
నానకరాంలు	54-40	57-20
గర్కలు	43-70	46-80
పాలకుర్కులు	59-80	
24 నంబర్లు	65-20	68-10
బంగారుతీగెలు	60-75	66-10
గుజ్జులు	61-70	68-40
గొట్టెలియ్యం		
కునుమలియ్యం	58-90	60-75
దొడ్డు బియ్యం	51-00	56-00
పెంబర్తు కొ॥	52-70	60-70
సాంబర్లు		
కొత్త సాంబర్లు	64-80	67-8.
మాళలు	42-00	45-50
వరంగల్ సాం॥	.67-00	78-50
బన్సీగోధుమలు	64-00	68-00
కుస్మలు	65-00	67-00
కందులు పెద్దవి కొ॥	44-25	47-50
కందులు చిన్నవి కొ॥	38-50	42-25
మినుములు	40-00	46-00
పెసలు	41-00	45-50
శెనగలు	82-00	42-00
పెసర్లు కొ॥	43-76	45-50
తెల్లజొన్నలు	42-25	46-00
పచ్చజొన్నలు	84-00	86-00
మిరపకాయలు	120-00	220-00
వనువు	102-00	107-00
ఉల్లిగడ్డ కొ॥	18-00	26-50
చింతపండు కొ॥	45-00	100-00
నల్లనువులు	88-50	89-00
తెల్లనువ్వులు	95-00	120-00
పర్దలు	40-00	41-00
పెద్ద కందిపప్పు	67-00	69-66
చిన్న కందిపప్పు	59-00	60-75
శెనగపప్పు	55-87	57-16
పెసరపప్పు	58-00	60-75
మినుపపప్పు	62-50	64-80
అముదాలు	64-50	66-00
అంకపిండి	42-00	42-87
ఇలాతికాయ చి॥	71-00	73-00
యెర్రనువ్వులు	100-00	107-00
పల్కునూనె	192-50	
యెర్ర బొబ్బర్లు	54-00	56-00
అల్లా		
యెల్లిగడ	85-00	4-000
(10 కిలో గ్రాములు)		
పత్తిగింజలుచిన్నవి కొ॥	81-26	88-00
శర్బతి గోధుమలు	67-00	69-66
యెర్రగి గోధుమలు	54-00	57-00
లంకపప్పు	87-50	89-80
ధనియాలు	115-00	121-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

నేడే చూడండి!

అభిమానం

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, మొ.

విజయలక్ష్మి టాకీస్
అమీర్ పేట

ఆటలు: 2-30, 6-0, 9-30
(Nima)

నేడు దర్శించండి

మదీనా ఆక్షన్‌హాల్ మదీనా బిల్డింగ్ ఫర్నిచర్, క్రాకరీ, కట్లరీ పాత్రలు, చేతుకర్ర బటన్ నాలీ చార్, గాడ్రెజ్, పాలబాదబండలు మరి ఇతర సామానులు మున్నగువాటి హక్కు భాగములు.

మొహమ్మద్ మహబూబ్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్
(B. A. P.) ఆక్షనీర్స్.

నగర వార్తలు

లాల్‌పేట గీతపారిశ్రామిక సహకార సంఘం

సికింద్రాబాద్ లాల్‌పేట ఐస్టిలో గీత పారిశ్రామిక సంఘమును నెలకొలుపుటకుగాను ఈమధ్య ఒక సమావేశము జరిగినది. అందులో ఎన్నుకొనబడిన కార్యవర్గము ఈవిధముగా కలదు:

కూరెల్లి లింగమయ్యగౌడు అధ్యక్షులు, కూరెల్లి బాలయ్యగౌడు కార్యదర్శి, కూరెల్లి అడివయ్యగౌడు కోశాధికారి. యీరమల్లు సాయన్న గౌడు కార్యవర్గసభ్యులు. యీరమల్లు సాంబయ్యగౌడు, సుంకరి శంకరయ్యగవుడు, కూరెల్లి యాదయ్య గవుడు, కూరెల్లి అంజయ్యగవుడు, పంజాల స్వామయ్యగవుడు, కూరెల్లి యీశ్వరయ్యగవుడు, యీరమల్లు పెంటయ్యగవుడు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, నవం 11

బంగారం	184.12
ఆర్నోక్ చిప్స్	185.00
పవర్	89.00
వెండి 100 తు॥	226.00
చిల్లర	2.28



డెహ్రాడూన్‌లోని అటవీ పరిశోధనా సంస్థ భవనం.

సహకార రంగంలో తగు శిక్షణ

పరిశీలక బృందం నియామకం

న్యూఢిల్లీ, నవం 11

సహకార శిక్షణ, పరిపాలన పరిశీలక బృందాన్ని భారత ప్రభుత్వము నియమించింది.

కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా పదిమంది సభ్యులుగల ఈబృందానికి నాయకులు వారి పేర్లివి: శ్రీ జగన్నాథ్‌ప్రసాద్ పహాడియా, లోకసభ సభ్యులు: శ్రీ పి.ఎస్. రాజగోపాల నాయుడు, శ్రీ కె.సి. ర్యాన్. సహకార శిక్షణ కేంద్ర సంఘం సభ్యుడూ, కార్యదర్శి ప్రొఫెసర్ కె. సుబ్రహ్మణ్యం నాయుడు, సహకార శాఖ ఆచార్యులు, ఆంధ్రా విశ్వవిద్యాలయం: శ్రీ దేవేంద్రనాథ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ మధ్య ప్రదేశ్ శ్రీ ఎ.పి. దివాన్, అభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ - రాజస్థాన్, అఖిలభారత సహకార సంఘం ప్రతినిధి- న్యూఢిల్లీ, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ప్రతినిధి. కేంద్ర సహకార శాఖ ఉపకార్యదర్శి ఈ సంఘంలో సభ్యులుగానూ కార్యదర్శిగానూ ఉంటారు.

సహకార రంగంలో శిక్షణకూ, పరిపాలనానికి యిప్పుడుగల యేర్పాట్లు సరిపోతాయో లేదో పరిశీలించి తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో సహకార రంగం అభివృద్ధికి అనుగుణముగా శిక్షణ కార్యక్రమం రూపొందించడానికి ఈబృందం తగుసిఫార్సులు చేస్తుంది. సహకారోద్యమంలో ఆసక్తిగల అనధికారుల క్రియాత్మక సహకారం సాధించడానికి చర్యలు సూచిస్తుంది. శిక్షణ కార్యక్రమాలను సమన్వయ పరచి సమర్థంగా నిర్వహించేందుకు అవసరమయిన పాలక సంబంధమయిన యేర్పాట్లు సిఫార్సుచేస్తుంది.

శిక్షణ కేంద్రాలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ నిర్వహించదగు పరిశోధనా కార్యక్రమాన్ని గురించి కూడా ఈబృందం సిఫార్సులుచేస్తుంది. ఈ కార్యక్రమాన్ని అమలు జరపడానికి ఎంత సొమ్ము అవసరమవుతుందో లెక్కిస్తుంది.

శిక్షణ కేంద్రాల వ్యవస్థ, సిబ్బంది పరిశోధనా ప్రమాణాలు, పరిశోధనా పద్ధతులు — వీటిని గురించి కూడా యీ బృందం పరిశీలన జరుపుతుంది.

మూడు నెలల లోగా నివేదికను సమర్పించాలని ఈబృందాన్ని కోరారు. ఈ బృందం ఢిల్లీనుంచి పని చేస్తుంది

సహకార ప్రాసెసింగ్, సహకార వాడకందార్ల సంఘాల వ్యవస్థను గురించి పరిశీలించేందుకు కూడా ప్రత్యేకబృందాలను నియమించడానికి చర్యలు తీసుకుంటున్నారు.

విజయవాడలో అజిత్‌నగరం ఏర్పాటు

విజయవాడ, నవంబర్ 11

విజయవాడ పట్టణంలోగల కాలవ కట్టమీద కావురముండే వారిని అక్కడ నుంచి విముక్తిచేసి ముఖ్యాలం పాడులో ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కౌన్సిల్ వారు కాలనీ ఒకదానిని ఏర్పాటుచేసి, ఎకరానికి 25 ప్లాట్ల చొప్పున ప్లాటు ఒక్కంటికి 183న్నర చ. గల చొప్పున విడగొట్టి నివాస సౌకర్యములను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. ఈ కాలనీకి "అజిత్‌నగర్" అని పేరుపెట్టారు. ఇప్పుడు స్పెషలాఫీసరు పేరు శ్రీ అజిత్‌సింగ్.

పందులు పోయిన తర్వాత నగరంలో పందులు తొలగించబడిన తర్వాత దానికి తగినట్టుగా ఆరోగ్య సౌకర్యాలు పెంపొందలేదు. వైట్ సాయిల్ తొలగింపుదార్లు ఇంకా ఎక్కువగా నియమింపబడాల్సి వుంది.

పట్టణంలో ఇప్పుడు మరీ నన్నదోమ ఎక్కువైంది హోటేళ్లలో ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు ఆకర్షించే మరీ పెద్ద ఈగలు కూడా ఎక్కువైనయి. మామూలుగా దీపావళి తర్వాత ఈగలూ, దోమలూ సర్దుకుపోవాల్సి వుంది. తర్వాత పట్టణంలో అనేక మందికి కాలు వాపులూ, గొంతువాపులూ తరుచుగా వస్తున్నయి. దానికి గాలి వాటురూ సంబంధం వుండి వుండవచ్చును.

తృతీయప్రణాళికలో సహకారాభివృద్ధికి రు.80కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, నవం 11

తృతీయ ప్రణాళికలో సహకారాభివృద్ధికార్యక్రమాల నిమిత్తము సుమారు రు. 80 కోట్లు వెచ్చించాలని సంకల్పించబడింది.

తృతీయ ప్రణాళికా కాలములో దేశములో సుమారు 80,500 కొత్త సేవా సహకార సంఘాలను నెలకొల్పడం జరుగుతుంది. ఇప్పుడు ఉన్న 53700 సొసయిటీలను సేవాసహకార సంఘాలుగా యేర్పాటుచేసి పునరుజ్జీవితం చేయడం జరుగుతుంది. పునర్వ్యవస్థీకరించిన కొత్త సొసయిటీలు అన్నిగ్రామాలకు విస్తరిస్తాయి. రైతాంగములో సూరింట 78 వంతుల మందికి వీటివలన లాభం చేకూరుతుంది. కొత్త సొసయిటీలకు, పునరుజ్జీవితంచేసే సొసయిటీలకు కూడా ప్రారంభదశలో మేనేజ్‌మెంటు సబ్సిడీ యిస్తారు.

గ్రామీణ సహకార సంఘాల సభ్యత్వము ద్వితీయ ప్రణాళిక అంతంలో సుమారు 19 మిలియన్‌ల మంది, తృతీయ ప్రణాళిక అంతంనాటికి సుమారు 36.8 మిలియన్‌లకు పెరుగుతుందని అనుకుంటున్నారు. 1965-66 లో సభ్యులకు లభ్యం అయే స్వల్పకాలిక, మధ్యకాలిక పరపతి రూ 500 కోట్ల పైచిలుకు ఉంటుంది. 1960-61 లో ఈపరపతి పరిమాణం రు. 190 కోట్లని అంచనా. ఈపరపతి విస్తరణ కార్యక్రమాన్ని అనుకొన్న ప్రకారం కొనసాగించ గలందులకై సహకార పరపతి వ్యవస్థ శాఖలు అన్నిస్థాయిల్లోనూ అదనపు డిపాజిట్లు, వాటా మూలధనం సేకరణద్వారా తగు వనరులను సమీకరించడం జరుగుతుంది కింద అపరేటివ్ బ్యాంకులను, కేంద్రాల్లో అపరేటివ్ బ్యాంకులను వ్యవస్థీకరిస్తారు. అర్థికముగానుకూడా బలపరచడము అవుతుంది. ఋణాల వసూళ్ళ కార్యక్రమాన్ని సులభతరం చేయడానికి, ఎక్కువ డిపాజిట్లను సేకరించడానికి వీలుగా ముఖ్యమైన మార్కెటు కేంద్రాలలోను, ఇతర కేంద్రాలలోను సెంట్రల్ బ్యాంకులు ఇంకా ఎక్కువ బ్రాంచీలను ఏర్పాటు చేస్తాయి.

రెండవ ప్రణాళిక ఆఖరునాటికి రైతులు రు. 88 కోట్ల దీర్ఘ కాలిక ఋణాన్ని చెల్లించవలసి వుంటుంది. తృతీయప్రణాళిక ఆఖరుకు ఆమొత్తం రు. 156 కోట్లకు పెరుగుతుందని అంచనా.

తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి 640 కొత్త ప్రాథమిక క్రయ, విక్రయ సంఘాలు నెలకొల్పబడగలవు. వాటితో ఆ సంఘాల సంఖ్య 2500కు పైగా పెరుగుతుంది. సహకారసంఘాల అధ్వర్యాన మార్కెటింగు కేంద్రాలూ, రైల్వే కేంద్రాలవద్ద అదనముగా 920 గోదాములూ, గ్రామప్రాంతాలలో సుమారు 9000 గోదాములూ నిర్మించబడతాయి.

జనగామ తాలూకాలో దారుణహత్య

హైద్రాబాద్, నవం 11

జనగామ తాలూకా యేడునూతుల గ్రామవాసి శ్రీ వి. పిచ్చిరెడ్డి అనునతనిని నవంబరు 8న రాత్రి వేళ దాదాపు 12 గురు వ్యక్తులు కలిసి చంపారని ఇక్కడికి సమాచారమందింది.

భూమి తగాదా విషయంలో పిచ్చిరెడ్డి, కొండల్ రెడ్ల మధ్య శత్రుత్వముండినదట. తత్పర్యవసానముగా కొండల్ రెడ్డి అతని అనుచరులు కలిసి పిచ్చిరెడ్డిని కర్రలతో బాదగా అతడు మరణించాడట. పోలీసు యీ విషయములో విచారణ చేయుచున్నది.

చతుర్థ అఖిలాంధ్ర ప్రదేశ్ హిందీ విద్యార్థిసమ్మేళనము

నవంబర్ 26, 27 న జరుగుతుంది. ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు సమ్మేళనమును ప్రారంభిస్తారు. హిందీ విద్యార్థుల సమస్యలు, ముఖ్యముగా హిందీతరుల సమస్యలు యిందు చర్చించబడగలవు. అంతర్రాష్ట్రీయ భాషా సమావేశము, దేవనాగరి లిపి సమావేశము కవి సమ్మేళనము గూడ యీ సందర్భమున నిర్వహింపబడును.

వనిపాకల గ్రామములో కాంగ్రెసు పార్టీ బహిరంగసభ

నల్లగొండ, నవంబరు 11

నల్లగొండ తాలూకాకు చెందిన వనిపాకల గ్రామము చాలా కాలము నుంచి కమ్యూనిస్టులకు కేంద్రముగా యుంటూ వున్నది. యీ గ్రామములో యింతకు ముందెన్నడూ కూడా కాంగ్రెసు పతాకము ఎగరబడినట్లు ఆధారాలులేవు. కాంగ్రెసు సంస్థపై యభిమానము చూపే వ్యక్తి ఆ గ్రామములో నివశించడానికి గూడ అనుకూలపరిస్థితి యేర్పడక పోయేది.

కాని చిట్యాల మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పంతంగి హన్మంతరావు, ఉపాధ్యక్షులు శ్రీ యిమ్మడి నర్సయ్యల అవిరళమయిన కృషి ఫలితముగా స్థానిక కమ్యూనిస్టులు చాలా మంది కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా యిచ్చి కాంగ్రెసు పార్టీలో చేరినారు. అదే గ్రామములో మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పంతంగి హన్మంతరావు, ఉపాధ్యక్షులు శ్రీ ఇమ్మడి నర్సయ్య, నల్లగొండ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చామల యాదగిరిరెడ్డి నిర్వహణలో యీ మధ్య ఒక బహిరంగసభ యేర్పాటు చేయబడినది. యీసభలో సుమారు 6,000 మంది ప్రజానీకము పాల్గొన్నారు. ఇందులో కొంత మంది వివిధ ప్రదేశాలనుంచి 8 లారీలతో 4 జీపుకార్లతో చేరవేయబడినారు. యీ కాంగ్రెసు సభలో పాల్గొనడానికి వచ్చిన ప్రజానీకము గ్రామములో ఒక ఊరేగింపు తీసినారు. యీ ఊరేగింపులో కాంగ్రెసు పార్టీ వర్థిల్లాలి, కమ్యూనిస్టుల దౌర్జన్యాలు నశించాలి, అనే నినాదాలు మిన్ను ముట్టాయి. తదుపరి ఒక బహిరంగసభ యేర్పాటు చేయబడినది. యీ సభకు కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరిన స్థానిక వాస్తవ్యులు శ్రీ కె. మీనారెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశములో నల్లగొండ జిల్లా పరిషత్తు కాంగ్రెసు పార్టీ లీడరు శ్రీ జి యస్. రెడ్డి ప్రసంగిస్తూ ప్రజలు శ్రద్ధతో పనిచేసిన కాంగ్రెసు పని యంటూ లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాభ్యున్నతికి అవిరళమయిన కృషి సలుపుతూ యున్నది. యీ నాడు సర్వత్రా అభివృద్ధి కార్యక్రమాలు పెరుగుతూ యుంటే యింకా యీ గ్రామములో మురికి కాల్వలను కూడా శుభ్రపరచడానికి స్థానిక పంచాయతీకమిటీ శ్రద్ధవహించకపోవడం చాలా విచారకరమయిన విషయమన్నారు. గ్రామ పంచాయతీ కమిటీలు గ్రామాభ్యున్నతికి చేసేప్రయత్నములో పోటీలు పడిన పొరుగు గ్రామానికన్న తమ గ్రామం అభివృద్ధి చెందవలెనని ఆ యా గ్రామాల పంచాయతీ కమిటీలు భావించి గ్రామాభ్యున్నతికి శ్రద్ధ ఎక్కువగా ప్రదర్శించే అవకాశము యేర్పడుతున్నదన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. రాంకృష్ణారెడ్డి కాంగ్రెస్ సంస్థచేస్తున్న ప్రజాసేవను క్లుప్తముగా వివరించారు.

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ని. హెచ్. శంకర్రావు ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ భారతదేశ సాంప్రదాయానికి వ్యతిరేకమయినదనియు, భారతదేశములో ఆపార్టీ పాలకపార్టీగా ఎన్నడూ కానేరదన్నారు. విదేశపెట్టుబడులయిన కమ్యూనిస్టులు భారతదేశమును విదేశాలకు అప్పజెప్పాలనే ప్రయత్నంలోవున్నారు. కనుక వీరి అసహజమయిన ప్రయత్నాలను నిర్భిన్నంచేయడానికి ప్రతి పౌరుడు సిద్ధంగాయుండవలెనన్నారు. భారతదేశములో జన్మించిన కమ్యూనిస్టులు మనసాంప్రదాయాన్ని మనసాగరకతను తుదముట్టింపజేయడానికి వీరు చేయుచున్నప్రయత్నము లెన్నడూ సఫలము కానేరవు. భారతదేశానికి త్యాగశీలురు నిస్వార్థపరులతో నిండియున్న కాంగ్రెస్ పార్టీ యండదండగా యుండగా విదేశపెట్టుబడి కార్యక్రమాలు నిష్ఫలం, నిరర్థకమన్నారు.

పిదప జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ సి. గోపాలరెడ్డి, శ్రీ వి. రాంలింగారెడ్డి, యల్లారెడ్డిగూడెం మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆర్. శంకరరెడ్డి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సి. యాదగిరిరెడ్డి ప్రసంగించారు.

1962 మార్చి నెలారంభంలో జనరల్ ఎన్నికలు

5 రోజులలో పోలింగు పూర్తి: చాలా కేంద్రాలలో గుర్తింపు పద్ధతి ఓటింగు

న్యూఢిల్లీ, నవం 11

దేశవ్యాప్తంగా ఒకేసారి 1962 మార్చి నెలారంభములో జనరల్ ఎన్నికలు జరుగుతాయి.

అయిదు రోజులలో పోలింగ్ పూర్తవుతుంది. ఆ తరువాత మూడు రోజులలో ఫలితాలు ప్రకటిస్తారు. ఒక ఆదివారంనాడు ఎన్నికలు ప్రారంభించి, ఆ తరువాతి ఆదివారంలోగా అంటే ఎనిమిది రోజులలో యీ కార్యక్రమాన్నంతనూ పూర్తి చేయాలని తలపెట్టబడింది.

పంజాబులో స్పితీ, లాహౌల్, హిమాచలప్రదేశ్‌లో చీనీ, పాంగీ వంటి మూడు నాలుగు నియోజక వర్గాలలో శీతోష్ణ పరిస్థితుల కారణముగా పోలింగు కొంతకాలం ఆలస్యమవుతుంది. అయితే అక్కడ కూడా 1962 మే నెలారంభంలో పోలింగు పూర్తి చేయాలని ఎన్నికల కమీషను ఆశిస్తోంది.

గత జనరల్ ఎన్నికలలో ఫిబ్రవరి 25 నుంచి మార్చి 15 వరకూ మొత్తం 19 రోజులపాటు పోలింగు జరిగింది. మార్చి 1 నుంచి మార్చి 25 వరకు ఫలితాలు ప్రకటించబడుతూ వచ్చాయి. అయితే 1952 నాటి జనరల్ ఎన్నికలకన్న యీ పరిస్థితి మెరుగే. ఆ తొలి ఎన్నికలు 1951 అక్టోబర్ 25 నుంచి 1952 ఫిబ్రవరి 25వరకూ అంటే దాదాపు 4 నెలలపాటు సాగాయి.

వీలైనంతత్వరగా పోలింగ్ పూర్తి చేయాలని, వీలైతే ఒకరోజు ఆలస్యాన్ని కూడా నివారించాలనీ రెండవ జనరల్ ఎన్నికల అనంతరం ఎన్నికల కమీషన్ తమ నివేదికలో పేర్కొన్నది.

కేరళలో లోకసభకు మాత్రమే ఎన్నికలు

కేరళలో 1962 లో శాసన సభకు ఎన్నికలు జరగకపోయినా, దేశంలో యితర ప్రాంతాలతోబాటు అక్కడ కూడా లోకసభకు ఎన్నికలు జరుగుతాయి.

1961వ సంవత్సరం ప్రథమార్థంలో నగర ప్రాంతాలలో ఇంటింటికీ తిరిగి ఓటర్ల జాబితాను సవరిస్తారు. నిరుడూ, యీ యేడాది గ్రామప్రాంతాలలో ఓటర్ల జాబితాను సవరిస్తారు. నిరుడూ, యీ యేడాది గ్రామప్రాంతాలలో ఓటర్ల జాబితాలను సవరించారు.

వచ్చే సంవత్సరం అఖరుకు మొత్తం దాదాపు 21 కోట్ల మంది ఓటర్లుంటారని ఉజ్జాయింపు అంచనా. 1957 జనరల్ ఎన్నికలలో మొత్తం ఓటర్ల సంఖ్య 19 కోట్ల 80 లక్షలు.

పోలింగు కాలపరిమితిని తగ్గించడమేగాక, ఎలక్షను కమీషను మరో ముఖ్యమైన మార్పునుకూడా ప్రవేశపెడుతోంది. అదే గుర్తింపుపద్ధతి. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఒక్కొక్క బ్యాలెట్ పెట్టెను వుంచేపద్ధతి దేశంలో చాలా ప్రాంతాలలో రద్దుఅవుతుంది. దీనికి బదులు, అందరు అభ్యర్థులపేర్లూ, చిహ్నాలూ ముద్రించబడివున్న ఒకబాలట్ పత్రం ఉంటుంది. అందరుఅభ్యర్థులకు ఒకేబాలట్ పెట్టె ఉంటుంది. ప్రతి ఓటరూ ఆబాలట్ పత్రంపై తనఓటుచేయదలచుకున్న అభ్యర్థి పేరుకూ, లేదా చిహ్నానికి ఎదురుకుండా రబ్బరుస్టాంపుతో గుర్తు పెట్టాలి.

దేశంలో వివిధప్రాంతాలలో జరిగిన దాదాపు 100శవన్నికలలోనూ, ఈ నం॥ కేరళలో జరిగిన ఎన్నికలలోనూ గుర్తింపుపద్ధతి ఓటింగ్ ప్రవేశపెట్టబడింది. ఆపద్ధతి ఉత్తమఫలితాలనిచ్చింది. ఈపద్ధతివల్ల ఓటింగ్ విధానం సుకరమవుతుందని ఎన్నికల కమిషను విశ్వసిస్తోంది. ఈపద్ధతిప్రకారం ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా బ్యాలట్ పెట్టె వుంచనక్కరలేదు.

గత జనరల్ ఎన్నికలలో సుమారు 21లక్షల బ్యాలట్ పెట్టెలు వాడారు. మరో ఆరులక్షల పెట్టెలు రిజర్వులో వుంచారు. గుర్తింపు పద్ధతిద్వారా అయిదు లక్షలకంటె ఎక్కువబాలట్ పెట్టెలు అక్కరలేదు.

పరిగణనపొందిన పార్టీలు

అభ్యర్థులకు చిహ్నాలు కేటాయించేందుకుగాను యీకమిషను నాలుగు అఖిలభారతపార్టీలనూ, పదిహేను రాష్ట్రపార్టీలనూ గుర్తించింది. గత జనరల్ ఎన్నికలలో చెల్లిన మొత్తం ఓట్లలో దేశంమొత్తంమీద మూడు శాతానికి పైగా ఓట్లుతెచ్చుకున్న పార్టీలను అఖిలభారత పార్టీలుగా గుర్తించారు. రాష్ట్రాలలోనూ అదే పద్ధతిఅనుసరిస్తున్నారు.

అఖిలభారతపార్టీలు ఇవి:- భారత జాతీయకాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీ, భారతకమ్యూనిస్టుపార్టీ, భారతీయ జనసంఘం

గుర్తించబడిన రాష్ట్ర పార్టీలివి:- ఆంధ్రప్రదేశ్‌లో పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్, ప్రజా పార్టీ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రంలో పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ, బిహార్‌లో జనతాపార్టీ, ఝార్‌ఖండ్ పార్టీ, హిమాచల ప్రదేశులో యునైటెడ్ ఇండిపెండెంట్ ఫ్రంట్, కేరళలో ముస్లింలీగ్, మధ్యప్రదేశ్, ఢిల్లీలో హిందూమహాసభ, మద్రాసు రాష్ట్రంలో ఇండియన్ నేషనల్ డెమోక్రటిక్ కాంగ్రెసు, ద్రవిడ మున్నేత్రకజగం, మైసూరులో లోక్ సేవాసంఘ్, ఒరిస్సాలో గణతంత్రపరిషత్, రాజస్థాన్‌లో రామరాజ్య పరిషత్, ఉత్తరప్రదేశ్, మణిపూరులో సోషలిస్టుపార్టీ, పశ్చిమ బెంగాలులో ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్టు).

గత జనరల్ ఎన్నికలు

1957లో జరిగిన జనరల్ ఎన్నికలకు ఓటర్లసంఖ్య దాదాపు 19 కోట్లు. లోక్‌సభకు 498 నియోజక వర్గాలూ (వీటిలో 312 ఏకసభ్య నియోజక వర్గాలూ) 91 ద్విసభ్య నియోజక వర్గాలూ), రాష్ట్ర శాసనసభలకు 2618 నియోజక వర్గాలు (వీటిలో 1984 ఏకసభ్య నియోజక వర్గాలూ, 584 ద్విసభ్య నియోజక వర్గాలూను) వున్నాయి.

దేశమంతటా రెండులక్షలకు పైగా పోలింగు కేంద్రాలేర్పాటు చేశారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు నవంబరు 11

ప్రారంభం	81—82	
ముగింపు	81—85	

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నవంబరు 13వ తేదీ రాత్రి బయలుదేరి ద్రోణాచలం వెడతారు. అక్కడినుంచి అనంతపురం వెళ్ళి నవంబరు 15వ తేదీ రాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు

ఎయిర్ మార్షల్ ముఖర్జీ మరణం

శ్రీ వి. కె. కృష్ణమీనన్ సంతాప సందేశం

న్యూఢిల్లీ, నవంబర్ 11

భారత వైమానిక దళ ప్రధాని ఎయిర్ మార్షల్ ముఖర్జీ అకాల మరణానికి తీవ్రమైన విచారం వెలిబుచ్చుతూ భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ న్యూయార్కు నుంచి రక్షణ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డికి యీ క్రింది సందేశం పంపారు:

"ఎయిర్ మార్షల్ ముఖర్జీ అకాల మరణం నాకు గాఢ సంతాపం కలిగించింది. ప్రభుత్వం తరపునా, రక్షణ మంత్రిత్వ శాఖలోని ఆయన సహచరుల తరపునా, సాయుధ బలాల తరపునా, శ్రీమతి శారదా ముఖర్జీకి, ఎయిర్ మార్షల్ తల్లిదండ్రులకూ, ఆయన కుమారునికీ మా గాఢ సంతాపాన్ని తెలియజేయండి. అనుభవజ్ఞుడూ, ధైర్యశాలీ, సమర్థుడూ అయిన ఆ ఆఫీసరన్నీ మన వైమానిక దళం కోల్పోయింది. భారతదేశం ఒక దేశభక్తిపూరితుడైన పుత్రుణ్ణి, పౌరుణ్ణి కోల్పోయింది. ఆయన సేవ చిరస్మరణీయం. ఈ సమయంలో నేను ఢిల్లీలో లేనందుకు విచారిస్తున్నాను".

అమరేశ ఔషధాలయం

6-11-60 తేది అమీర్ పేట (హైద్రాబాద్)లో అమరేశ ఔషధాలయ చతుర్థ వార్షికోత్సవము జరిగెను. ఆయుర్వేదవైద్య సంఘ కార్యదర్శులు శ్రీ సయ్యద్ హాబీబ్, శ్రీ యస్.ఆర్. యోగి, శ్రీ విఠల్ ప్రసాద్ వైద్యాయుర్వేద చికిత్సా ప్రాశస్త్యమునుగురించి ఉపన్యసించిరి. తేగపేట వైదికాశ్రమ బాలికలచే నృత్య, నాటికలు ప్రదర్శింపబడెను.